PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

బుధవారం 14-01-2026 | పేజీలు : 8 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 134 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

# చలానా పడిన వెంటనే..

## ఖాతా నుంచి చెల్లింపు జరగాలి: రేవంత్‌రెడ్డి



చలానాల విషయంలో కఠినంగా వ్యవహరించాలని సీఎం రేవంత్ రెడ్డి పోలీసులకు కీలక సూచనలు చేశారు.



హైదరాబాద్: చలానాల విషయంలో కఠినంగా వ్యవహరించాలని సీఎం రేవంత్ రెడ్డి పోలీసులకు కీలక సూచనలు చేశారు. యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన 'అరైవ్ అలైవ్' రోడ్ సేఫ్టీ ప్రచార కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ.. "వాహనంపై చలాన్ పడిన వెంటనే బ్యాంక్ ఖాతా నుంచి డబ్బులు కట్ అయ్యేలా చూడాలన్నారు. యజమాని వాహనాన్ని రిజిస్ట్రేషన్ చేయించడానికి వచ్చినప్పుడే బ్యాంక్ ఖాతా వివరాలు తీసుకోండి. ఆ వివరాలు సింక్ చేయండి. చలాన్ పడిన వెంటనే ఆటోమేటిక్‌గా డబ్బులు ఖాతా నుంచి కట్ కావాలి" అని రేవంత్ అన్నారు. రోడ్డు ప్రమాదాల వల్ల దేశ జీడీపీలో 3 శాతం మేర నష్టం జరుగుతోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

# అంతర్జాతీయ కైట్ ఫెస్టివల్..

## పతంగి ఎగురవేసిన ప్రధాని మోదీ

ప్రధాని నరేంద్రమోదీ సోమవారం అంతర్జాతీయ కైట్ ఫెస్టివల్‌ను ప్రారంభించారు. జర్మనీ ఛాన్సలర్ ఫ్రెడ్రిక్ మెర్జ్‌తో కలిసి ఈ వేడుకలో పాల్గొన్నారు. ప్రస్తుతం గుజరాత్ పర్యటనలో ఉన్న మోదీ.. అహ్మదాబాద్‌లోని సబర్మతి నదీతీరంలో జరుగుతోన్న ఈ ఫెస్టివల్‌లో ఛాన్సలర్‌తో కలిసి కైట్ ఎగురవేశారు. ఈ ఉత్సవంలో 50 దేశాలకు చెందిన ఔత్సాహికులు పాల్గొన్నారని గుజరాత్ ప్రభుత్వం వెల్లడించింది. ఇందులో హనుమాన్ పతంగి ఆకర్షణగా నిలిచింది. గత ఏడాది ఈ ఫెస్టివల్‌కు 3.83 లక్షల మంది సందర్శకులు వచ్చారు. ఈ ఏడాది ఆ సంఖ్య 5 లక్షలకు వరకు ఉండొచ్చని తెలుస్తోంది. ఇక్కడికి వచ్చేవారు ధోలవీర, ఐక్యతా విగ్రహాన్ని కూడా సందర్శిస్తున్నారని, దీనివల్ల రాష్ట్ర పర్యాటకానికి ఊతం లభిస్తోందని పేర్కొంది.



# యూటర్న్ తీసుకుని సూచీలు రయ్ రయ్..

ముంబయి: అమెరికా టారిఫ్ భయాలు.. విదేశీ మదుపర్ల అమ్మకాలతో ఉదయం భారీ నష్టాల్లో మొదలైన సూచీలు.. అనూహ్యంగా యూటర్న్ తీసుకున్నాయి. దాదాపు 700 పాయింట్లకు పైగా నష్టపోయిన సెన్సెక్స్.. 25,500 దిగువకు వెళ్లిన నిఫ్టీ.. మళ్లీ లాభాల బాట పట్టాయి. అదీ కేవలం గంట వ్యవధిలోనే. అంతలా మార్కెట్‌ను ప్రభావితం చేశారు భారత్‌లో అమెరికా రాయబారి సెర్గియో గోర్. అంబాసిడర్‌గా సోమవారం బాధ్యతలు చేపట్టిన సందర్భంగా

పేజి 2లో ▶

## గంటలో స్టాక్ మార్కెట్‌లో మారిన సీన్



## రిట్ విషయంలో సీఎం రేవంత్ తీరును ప్రజాక్షత్రంలో ఎండగడతాం: హరీశ్ రావు

నిజస్వరూపం బయటపడింది: గతంలో పాలమూరు ప్రాజెక్టుపై ఏపీ ప్రభుత్వం అడ్డంకులు సృష్టించిందని, ఇప్పుడు రేవంత్ రెడ్డి మాత్రం తెలంగాణ హక్కులను ఏపీకి దారదత్తం చేస్తున్నారని ధ్వజమెత్తారు.

చర్చల వెనుక మర్మం: "కోర్టులు వద్దు.. చర్చించుకుందాం" అని రేవంత్ రెడ్డి అనడం వెనుక ఉద్దేశం తెలంగాణ నీటి హక్కులను ఏపీకి అప్పగించడమేనా? అని ప్రశ్నించారు.



## శిర్డీ సాయినాథుడ్ని దర్శించుకున్న మంత్రి లోకేశ్ దంపతులు



అమరావతి: శిర్డీలోని సాయినాథుడ్ని ఏపీ మంత్రి నారా లోకేశ్, ఆయన సతీమణి బ్రాహ్మణి దర్శించుకున్నారు. సాయిబాబాకు నిర్వహించే కాగడ హారతి, ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో వారు పాల్గొన్నారు. మంత్రి లోకేశ్ దంపతులకు ఆలయ ట్రస్ట్ సభ్యులు, అధికారులు స్వాగతం పలికి దుశ్శాలువతో సత్కరించారు. హారతి అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలను వారికి అందజేశారు. మంత్రి లోకేశ్ వెంట ఎమ్మెల్యే పులివర్తి నాని తదితరులు ఉన్నారు.

## రాజకీయ పార్టీగా ఉండేందుకు వైకాపాకు అర్హత లేదు: పార్థసారథి



## పండుగ రద్దీ వేళ 12 జన్‌సాధారణ్ ప్రత్యేక రైళ్లు.. రూట్..టైమింగ్స్ ఇవే!



# యూరియా ఇవ్వని వ్యక్తి..

## యూరియా ఇవ్వని వ్యక్తి..

## పాలమూరును సస్యశ్యామలం చేస్తారా?:

## సీఎం రేవంత్‌పై కేటీఆర్

- పరిశ్రమల తరలింపు: గత ప్రభుత్వ హయాంలో తాము తెచ్చిన 14 పరిశ్రమలు ఇప్పుడు రేవంత్ రెడ్డి తీరు వల్ల రాష్ట్రం నుంచి వెళ్లిపోయే పరిస్థితి వచ్చిందని కేటీఆర్ ఆరోపించారు.
- యూరియా మరియు రైతుల సమస్య: రైతులకు కనీసం యూరియా కూడా అందించలేకపోయిన వ్యక్తి, పాలమూరును సస్యశ్యామలం చేస్తామనడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు.



## ఆత్రేయపురంలో 'సంక్రాంతి' సందడి.. ప్రారంభమైన పడవల పోటీలు



రావులపాలెం పట్టణం: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురంలో సంక్రాంతి సంబరాలు కొనసాగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా మూడు రోజుల పాటు 'సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ' పేరిట వివిధ పోటీలకు శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే. తొలిరోజు ఈత, రంగవల్లుల పోటీలు, ఫుడ్ ఫెస్టివల్ జరిగాయి.

పేజి 2లో ▶

## పోలవరం - నల్లమల సాగర్ వల్ల తెలంగాణకూ ఉపయోగం: మంత్రి నిమ్మల



అమరావతి: తెలుగు రాష్ట్రాలు సోదరభావంతో అభివృద్ధి చెందాలన్నది ఏపీ సీఎం చంద్రబాబు ఆకాంక్ష అని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. పోలవరం - నల్లమల సాగర్‌కు ఎలాంటి అభ్యంతరాలు చెప్పొద్దని తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ ఏడాది కూడా 4,600 టీఎంసీల నీరు సముద్రంలో కలిసిందని గుర్తు చేశారు.

పేజి 2లో ▶

## నీతిఆయోగ్ సూచనలతో ఉపాధి హామీ పథకంలో మార్పులు: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



# సంపాదకీయం

## ‘సర్’ కుత్సితం, ఓటు పరిహాసం

రాష్ట్ర ప్రభుత్వాలపై గవర్నర్ల స్వారీ నుంచి రాష్ట్రపతి స్థానాన్ని తక్కువ చేయడం వరకూ రాజ్యాంగ వ్యవస్థల దుర్వినియోగం, వీటిపై అత్యున్నత న్యాయస్థానంలోనే ఆలస్యాలు, అరకొర సాంకేతిక సమర్థనలూ మోడీ ప్రభుత్వ హయాంలో పరిపాటిగా మారాయి. అత్యున్నత న్యాయ వ్యవస్థలోనూ వివాదాస్పద పరిణామాలు సంభవిస్తున్నాయి. వీటిలో మరింత ఆందోళనకరమైందీ, ప్రజాస్వామ్యానికి ప్రాణప్రదమైన ఓటుకే చేటు తెచ్చేది ‘సర్’ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) తతంగం. దీనిపై ప్రతిపక్షల విమర్శలు తప్ప బడా మీడియాలో ఎలాంటి తీవ్ర చర్చ జరక్కపోవడం ఆశ్చర్యమేగానీ అనూహ్యం కాదు. గత నెలలో ముగిసిన పార్లమెంటు సమావేశాలలోనూ ‘సర్’ను చర్చకు పెట్టడానికి తీవ్ర పోరాటం అవసరమైంది. ఆ చర్చలో పాల్గొంటూ హోంమంత్రి అమిత్ షా ఈ దేశ ప్రధాని, ముఖ్యమంత్రి వంటి కీలక పదవులకు విదేశీయుల ఓట్లతో ఎన్నికయ్యే అవకాశం కల్పించబోము అని తీవ్ర హెచ్చరికలే చేశారు.

2024లో జరిగిన ఎన్నికల వరకూ దేశంలో అసలు ‘సర్’ అనే మాట లేదు. రాజ్యాంగం 324వ అధికరణం ఎన్నికల కమిషన్ నియామకం గురించి చెబుతుంటే 326వ అధికరణం మధ్యలో ఓటర్ల జాబితాల సవరణ పరిశీలన గురించి చెబుతుంది. దాన్ని స్పెషల్ రివిజన్, సమ్మరీ రివిజన్ అనే పేర్లతోనే పిలిచేవారు. 2024 ఎన్నికల తర్వాత 2025 జూన్‌లో బీహార్ శాసనసభ ఎన్నికలు జరగవలసి వుండగా నెల రోజుల ముందు ఎన్నికల సంఘం హఠాత్తుగా ఈ ‘సర్’ ప్రక్రియను ప్రకటించింది. అది కూడా నెల రోజుల లోపల పూర్తి కావాలని ఆదేశించింది. ఆరున్నర కోట్ల మంది ఓటర్లను అంత తక్కువ వ్యవధిలో పరిశీలించడం సాధ్యం కాదని చెప్పినా పెడచెవిని పెట్టింది. ఓటరు నమోదు కోసం పదకొండు పత్రాలలో ఏదైనా ఒకటి చూపించాలని చెప్పింది. చివరకు దాదాపు 69.5 లక్షల ఓట్లను తొలగించి శాసనసభ ఎన్నికలు జరిపింది. ఒక్క ఓటును కూడా చేర్చింది లేదు. అందుకే దీన్ని స్పెషల్ ఇంటెన్సివ్ రిమూవల్ (తొలగింపు) అనడమే సరైంది. బీహార్‌లో పోలింగ్ జరిగినప్పుడు తమ పేరు లేదంటూ అనేక చోట్ల ఓటర్లు ఆందోళన చేశారు. ఫలితం లేదు. ఆ వెంటనే మరో పన్నెండు రాష్ట్రాలలో ‘సర్’ చేపట్టారు. వీటిలో పశ్చిమ బెంగాల్, కేరళ, తమిళనాడు వంటివి ఎన్నికలు జరగాల్సిన రాష్ట్రాలు మాత్రమే గాక బిజెపి యేతర పార్టీల పాలనలో వున్నాయి. యు.పి, గుజరాత్, గోవా వంటివి కూడా వున్నాయి. వీటన్నిటిలోనూ కోట్ల ఓట్లు తొలగించబడ్డాయి. తమిళనాడులోనే 97 లక్షల ఓట్లు, యు.పి లో 2.95 కోట్ల ఓట్లు తీసివేయడం కొన్ని దేశాల జనాభా కంటే ఎక్కువగా వుంది.

### అంతా రహస్యమే

గతంలో ఓటరుగా చేరండంటూ ప్రచారోద్యమాలు నడిచేవి. ఓటరు ఐ.డినే గాక ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్, బ్యాంకు ఖాతా, ఐడెంటిటీ కార్డు వంటివి నాలుగైదు పత్రాలలో ఏది తెచ్చినా చాలని ముందే ప్రకటించేవారు. ఇప్పుడు మొత్తం మారిపోయింది. ఎవరిని తొలగించారో జాబితా ఇవ్వడానికి కూడా ఎన్నికల సంఘం నిరాకరిస్తే సుప్రీం కోర్టు వెంటపడాల్సి వచ్చింది. ఇప్పటికైనా ఓటరు వారి బూత్‌లో చూసుకోవలసిందే గానీ తగిన వ్యవధితో సమగ్ర జాబితా లేకుండా పోయింది. ఇ.సి ఏర్పాటు పూర్తిగా ప్రధానమంత్రి చేతుల్లోకి వెళ్లిపోయింది. ఎన్నికల కమిషనర్లు పొరబాటు చేసినా చర్య తీసుకోకుండా ముందస్తు రక్షణ (ఇమ్యూనిటీ) కల్పిస్తూ చట్టం చేయబడింది.

దేశానికి గర్వకారణమైన నోబెల్ బహుమతి గ్రహీత అమర్త్య సేన్‌కు కూడా విదేశీయుడు కాదని నిరూపించుకోవలసిందిగా నోటీసు ఇచ్చారు (సోనియా గాంధీ పౌరసత్వం పొందకుండానే ఓటరుగా నమోదైనారనే దానిపై ఢిల్లీ హైకోర్టు ముందే విచారణ జరుపుతున్నది.). దక్షిణ గోవా కాంగ్రెస్ ఎం.పి విరియాటో ఫెర్నాండెజ్‌కు అధికార పత్రాలతో తన పౌరసత్వం నిరూపించుకోవలసిందిగా ఎన్నికల సంఘం నోటీసులిచ్చింది. ఆయన గతంలో 28 ఏళ్లపాటు నౌకాదళాధికారిగా పనిచేశారు. వీరందరూ చొరబాటుదారులు గనక ప్రత్యేకంగా నోటీసులు జారీ చేయవలసి వచ్చిందా? ‘సర్’ కేసు విచారిస్తున్న సుప్రీంకోర్టు న్యాయమూర్తులు ‘ఈ పత్రాలు ఇప్పటికిప్పుడు మేమే చూపించలేం. మామూలు మనుషులు ఎక్కడ చూపించగలర’ని ప్రశ్నించారు. 2003 ఓటరు జాబితాలను ఆధారంగా తీసుకుని 2025-26లో పోల్చి చూస్తే ఇలాంటి తేడాలు రాకుండా ఎలా వుంటాయి? అందులోనూ 39 శాతం మంది వలసలు పోయే బీహార్ వంటి చోట్ల ఇళ్ల సర్వేలో కనిపించలేదు గనక కోట్ల మందిని తీసేయడమేంటి?

### 2003 దేనికి? పౌరసత్వం సవాలేంటి?

ఈ గందరగోళం కావాలని సృష్టించిందే. ఎప్పుడైనా రెన్యువల్ లేదా వెరిఫికేషన్ అంటే వున్న పత్రాన్ని లేదా ఆధారాన్ని చూస్తారు. 2025లో వెరిఫికేషన్ అంటే అంతకు ముందు ఎన్నికలు జరిగిన నాటి జాబితాలు చూడాలి. 2019, 2014 ఎన్నికలకు ఉపయోగించిన జాబితాలు ఎందుకు అక్కరకు రాకుండా పోయాయి? అలాగే రాష్ట్రాలలోనూ అంతకు ముందు ఎన్నికల తేదీలను చూడాలి. కానీ 2003ను కొలబద్దగా ఎందుకు తీసుకున్నట్టు? గుజరాత్‌లో మారణకాండ అనంతరం ఎన్నికలు జరిపించి మోడీ రెండవసారి ముఖ్యమంత్రి కావడం, వెంటనే 2004 ఎన్నికలలో వాజ్‌పేయి ప్రభుత్వం ఓడిపోవడం అప్పుడే జరిగాయి. దానికీ ఈ ఎంపికకూ ఏమైనా సంబంధం వుందేమో ఇ.సి కే తెలియాలి కానీ మొత్తం ‘సర్’ పారదర్శకత్వని నిగూఢ వ్యవహారంగా తయారైంది. ప్రస్తుత దఫా ముగిసిన తర్వాతనే ‘సర్’ ప్రక్రియ రాజ్యాంగ బద్ధత తేలుస్తామని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ప్రకటించడంబట్టి చూస్తే జరగబోయే శాసనసభ ఎన్నికలకు ఇదే కొనసాగడం తథ్యం. ఒక్క బిజెపి తప్ప ఏ జాతీయ పార్టీ గానీ చాలా ప్రాంతీయ పార్టీలు గానీ ‘సర్’ను బలపర్చడం లేదు. టిడిపి, జనసేన, వైసిపి, బిఆర్ఎస్ వంటివి మాత్రం వ్యతిరేక పోరాటం చేయడం లేదు.

రాజ్యాంగం రెండవ భాగంలో పౌరసత్వం సంబంధించిన నిబంధనలున్నాయి. 324వ అధికరణంలో ఓటర్ల జాబితాకు సంబంధించిన ఎన్నికల సంఘం అధికారాలు వున్నాయి. ఈ రెండు చోట్ల చూస్తే ఎక్కడా ఇ.సి పౌరసత్వం ఇస్తుందని కానీ నిర్ధారిస్తుందని కానీ లేదు. ఒక దశలో అంటే రాష్ట్రాల వాదన వినేప్పుడు సుప్రీం కోర్టు ధర్మాసనం కూడా ‘పౌరసత్వం మీ బాధ్యత కాదు కదా?’ అని ఇ.సి ని ప్రశ్నించింది. అదే సమయంలో మరోవైపు నుంచి ‘దేశ పౌరులు కాని వారికి ఓటు హక్కు

## యూరియా ఇవ్వని వ్యక్తి.. పాలమూరును సస్యశ్యామలం చేస్తారా?: సీఎం రేవంత్‌పై కేటీఆర్

మొదటి పేజీ తరువాయి

మహబూబ్‌నగర్: బీఆర్ఎస్ హయాంలో పెట్టిన పరిశ్రమలకు ఇప్పుడు రిబ్బన్లు కట్ చేస్తున్నారని మాజీ మంత్రి కేటీఆర్ వ్యాఖ్యానించారు. మహబూబ్‌నగర్‌లో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులకు సన్మాన కార్యక్రమం జరిగింది. మహబూబ్‌నగర్‌లో ఐటీ హబ్ పెట్టి 14 పరిశ్రమలు తెస్తే ఇప్పుడు పారిపోయేలా చేశారని కేటీఆర్ ఆరోపించారు. పాలమూరు రైతన్నలను రేవంత్‌రెడ్డి ఎండపెడుతున్నారని విమర్శించారు. యూరియా ఇవ్వని వ్యక్తి పాలమూరును సస్యశ్యామలం చేస్తామంటున్నారంటూ ఎద్దేవా చేశారు.

“కృష్ణా జలాలు మన వద్ద ఉన్నప్పుడే తీసుకుంటే కిందకు వెళ్లవు. ఈ విషయంలో పాత బాస్‌కు కోపం రావద్దు.. కేసీఆర్‌కు పేరు రావద్దనేది రేవంత్ ఆలోచన. రేవంత్ రెడ్డి నిజాయతీ గల మోసగాడు. ప్రజలు మోసగాళ్లనే నమ్ముతారని రేవంత్ చెప్పేవారు. పదేపదే మోసపోతే ప్రజలదే తప్పు అవుతుంది. అభివృద్ధి పనులకు డబ్బులు లేవని కాంగ్రెస్ ఎమ్మెల్యేలే చెబుతున్నారు. డబ్బులు మూటలు కట్టి దిల్లీకి పంపితే రాష్ట్రంలో పనులకు ఎలా వస్తాయి? ఆంధ్రా కాంట్రాక్టర్లకు సీఎం పెద్దపీట వేస్తున్నారని జడ్చర్ల ఎమ్మెల్యేనే అంటున్నారు. తమ ప్రభుత్వం వస్తుందో? రాదో? తెలియదు. హామీ ఇవ్వనని జూపల్లి చెప్పారు. హామీలు, పథకాల అమలు గురించి ప్రశ్నిస్తే దూషిస్తున్నారు. అదృష్టం బాగుండి రేవంత్ సీఎం అయ్యారు” అని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

ఇప్పుడు గుర్తులు ఉంటాయ్..

“సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ గుర్తు లేకుండా ఎన్నికలు జరిగాయి. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గుర్తు ఉంటుంది. మున్సిపల్ ఎన్నికల్లో మన పార్టీ సత్తా ఏంటో చూపించాలి. కేవలం కేసీఆర్, కారు గుర్తును మాత్రమే గుర్తు పెట్టుకోవాలి. అన్నీ ఆలోచించే అభ్యర్థిని బీఆర్ఎస్ నిలబెడుతుంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు లేకపోయినా కేసీఆర్ ఉంటారని ప్రజలు భావించారు. ఎమ్మెల్యేలు లేకుంటే కేసీఆర్ ఎలా ఉంటారనే లాజిక్ మరిచారు. అందుకే, మళ్లీ తప్పు చేయకుండా, ఎంపీటీసీ, మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేయాలి. రెండేళ్ల తర్వాత కేసీఆర్ అధికారంలోకి వచ్చాకే అభివృద్ధి పనులు పరుగులు పెడతాయి. కొడంగల్ సహా 14 స్థానాల్లో కాంగ్రెస్‌ను ఈసారి ప్రజలు బొందపెడతారు. జిల్లాలను ముట్టుకుంటే అగ్గి రగులుతుంది. కాంగ్రెస్‌ను దహించివేస్తుంది” అని కేటీఆర్ అన్నారు.

## పోలవరం - నల్లమల సాగర్ వల్ల తెలంగాణకూ ఉపయోగం: మంత్రి నిమ్మల

మొదటి పేజీ తరువాయి

పోలవరం దగ్గర వరదనీరు వాడుకోకుంటే నీళ్లన్నీ సముద్రం పాలవుతాయని అన్నారు. “గోదావరిలో పుష్కలంగా నీరుందనే కాళేశ్వరానికి మేం అభ్యంతరం చెప్పలేదు. పోలవరం - నల్లమల సాగర్ వల్ల తెలంగాణకు కూడా ఉపయోగం ఉంది. ఏపీకి సరిపోగా నీరు మిగిలితే తెలంగాణ కూడా వాడుకోవచ్చు. అందుకే, పోలవరం - నల్లమల సాగర్ వల్ల తెలంగాణకూ నష్టం లేదని చెబుతూనే ఉన్నాం. సముద్రంలో కలిసే 3 వేల టీఎంసీల్లో 200 టీఎంసీలు వాడుకుంటామన్నాం. గత 50 ఏళ్లలో గోదావరి నుంచి 1.53 లక్షల టీఎంసీలు సముద్రంలో కలిశాయి” అని నిమ్మల వెల్లడించారు.

## ఆత్రేయపురంలో ‘సంక్రాంతి’ సందడి.. ప్రారంభమైన పడవల పోటీలు

మొదటి పేజీ తరువాయి

రెండో రోజు డ్రాగన్ పడవల పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, అధికారులు ప్రారంభించారు. దీనిలో పాల్గొనేందుకు పలు రాష్ట్రాల నుంచి సుమారు 250 మంది వచ్చారు. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి పెద్దఎత్తున ప్రజలు తరలిరావడంతో ఆత్రేయపురంలో సందడి వాతావరణం నెలకొంది.

## నీతిఆయోగ్ సూచనలతో ఉపాధి హామీ పథకంలో మార్పులు: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: వీబీ జీ రామ్‌జీ ఉపాధి హామీ పథకం మీద కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. కొత్త చట్టంతో ఈ పథకంలో సాంకేతికత ఉపయోగించామన్నారు. పారదర్శకత, జవాబుదారీతనం తీసుకురావడంతో పాటు వంద రోజుల పనిదినాలను 125కి పెంచామన్నారు. వ్యవసాయ సీజన్‌లో కూలీల కొరత లేకుండా.. వ్యవసాయానికి అనుసంధానం చేస్తున్నామన్నారు. వ్యవసాయ సీజన్ లేనప్పుడు 125 పని దినాలు దొరికేలా చూస్తామన్నారు.

“ఈ పథకం ద్వారా రాష్ట్రాలకి అదనపు భారం పడుతుంది. అయితే, కేంద్రం కూడా అదనంగా ఖర్చు పెడుతుంది. కూలీల పేరుతో నకిలీ జాబ్ కార్డులు తయారు చేసే దళారీ వ్యవస్థను నిర్మూలించడమే ఈ చట్టం ఉద్దేశం. నీతి ఆయోగ్ సూచనలతో కొత్త ఉపాధి హామీ పథకంలో మార్పులు చేశాం”అని తెలిపారు.

### అదే అయితే మూడుసార్లు ఎలా గెలుస్తాం?

భాజపా గాలివాటంతో గెలుస్తుందన్న కేటీఆర్ వ్యాఖ్యలపై కిషన్ రెడ్డి ఘాటుగా స్పందించారు. గాలివాటం అయితే దేశంలో మూడు సార్లు అధికారంలోకి ఎలా వచ్చామో చెప్పాలన్నారు. మళ్లీ గెలిచి దేశంలో ప్రధానిగా మోదీ అధికారంలోకి వస్తారన్నారు. బీఆర్ఎస్ పని అయిపోయిందని ఎద్దేవా చేశారు. పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచి చూపించామన్నారు.

### అక్కడకు వెళ్లి అలా అడుగుతారా?

హిజాబ్ ధరించే మహిళను ప్రధాని చేయాలని మజ్లీస్ అధినేత అసదుద్దీన్ ఓవైసీ చేసిన వ్యాఖ్యల పట్ల కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్‌కు వెళ్లి బొట్టు పెట్టుకునే హిందువును ప్రధాని చేయాలని ఓవైసీ అడుగుతారా అని ప్రశ్నించారు. పాకిస్థాన్‌లో హిందువులు లేకుండా చేశారని, బంగ్లాదేశ్‌లో హిందువులను హింసిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో హిందువులు లేకుంటే ప్రజాస్వామ్యం ఉండదన్నారు. మతాల పేరు మీద రాజకీయాలు నడవవని ఓవైసీ గుర్తుపెట్టుకోవాలని హితవు పలికారు.

## చలానా పడిన వెంటనే.. ఖాతా నుంచి చెల్లింపు జరగాలి: రేవంత్‌రెడ్డి

మొదటి పేజీ తరువాయి

ప్రతి నిమిషానికో రోడ్డు ప్రమాదం జరుగుతోందని, 3 నిమిషాలకో ప్రాణం పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాద నివారణకు పోలీసుశాఖ ప్రణాళిక చేపట్టిందన్నారు. రాష్ట్ర పోలీసు వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని చెప్పారు. “సమాజంలో కొందరి నిర్లక్ష్యం మరొకరికి ప్రాణాపాయంగా మారుతోంది. రోడ్డు ప్రమాదాలపై విద్యార్థి దశలోనే అవగాహన కల్పించాలి. ఫిజికల్ క్రైమ్‌తో పాటు సైబర్ నేరాలు భారీగా పెరిగిపోయాయి. సైబర్ నేరాల నియంత్రణలో తెలంగాణ అగ్రస్థానంలో ఉంది. డ్రగ్స్ నియంత్రణకు ఈగల్ ఫోర్స్ ఏర్పాటు చేశాం. వీటి నియంత్రణలో హైదరాబాద్ ప్రథమ స్థానంలో ఉంది”అని రేవంత్‌రెడ్డి తెలిపారు.

### ఈ ఉద్యమంలో అందరూ పాల్గొనాలి: డీజీపీ శివధర్‌రెడ్డి

ప్రమాదాల నివారణ కోసం అరైవ్ అలైవ్ అనే ఈ ఉద్యమాన్ని ప్రారంభిస్తున్నామని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. ఇందులో పోలీసులు, రవాణా శాఖ పని మాత్రమే కాదు.. ప్రజాప్రతినిధులు, ప్రజలందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. గతేడాది రోడ్డు ప్రమాదాలు పెరిగినా.. విస్తృత అవగాహనతో మరణాల సంఖ్య తగ్గిందని చెప్పారు. అందరూ కచ్చితంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. జనవరి 13 నుంచి 24 వరకు పది రోజుల పాటు అరైవ్ అలైవ్ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు.

## తెలంగాణ ప్రాజెక్టులకు నేనెప్పుడూ అడ్డు చెప్పలేదు: ఏపీ సీఎం చంద్రబాబు

అభివృద్ధిలో రైతులను భాగస్వాములను చేస్తున్నామన్నారు. పోలవరం అద్భుతమైన ప్రాజెక్టు అని.. అది పూర్తయితే దక్షిణ భారతంలో ఏ రాష్ట్రమూ మనతో పోటీ పడలేదని చెప్పారు. నల్లమలసాగర్ ద్వారా రాయలసీమ ప్రాంతంతో పాటు ప్రకాశం జిల్లాలోని పలు ప్రాంతాలకు నీరు ఇచ్చే అవకాశం ఉంటుందన్నారు. ఈ ప్రాజెక్టుతో ఎవరికీ నష్టం లేదన్నారు. ఎగువ నుంచి వదిలిన నీళ్లు పోలవరం నుంచి నల్లమల సాగర్‌కు తీసుకెళ్లి వాడుకుంటే తప్పేంటని ప్రశ్నించారు. పోలవరంలో మిగిలిన నీటిని తెలంగాణ కూడా వినియోగించుకునే అవకాశం ఉంటుందన్నారు. ఆ రాష్ట్రంలో ప్రాజెక్టులు కట్టినప్పుడు తానెప్పుడూ అడ్డు చెప్పలేదని సీఎం గుర్తుచేశారు. భోగాపురం ఎయిర్‌పోర్టును త్వరలోనే జాతికి అంకింతం చేస్తామన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను కేంద్ర ప్రభుత్వ సహకారంతో కాపాడుకున్నామని వివరించారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల సెంటిమెంట్ అని.. ఆ ప్లాంట్‌ను నిలబెట్టి తీరుతామన్నారు. దేశంలోకి వచ్చిన విదేశీ పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకే వచ్చాయని తెలిపారు. పెట్టుబడులకు డెస్టినేషన్‌గా రాష్ట్రం మారిందన్నారు. ఎస్ఐపీబీ ద్వారా రూ.8.74లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపామని.. వాటి ద్వారా కూడా పెద్దఎత్తున ఉద్యోగాలు వస్తాయన్నారు.

## రిట్ విషయంలో సీఎం రేవంత్ తీరును ప్రజాక్షత్రంలో ఎండగడతాం: హరీశ్ రావు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: పోలవరం - నల్లమల సాగర్‌కు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పూర్తి స్థాయిలో సహకారం అందిస్తున్నారని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. సీఎం రేవంత్ నిజస్వరూపం, ద్రోహబుద్ధి సుప్రీంకోర్టు సాక్షిగా బట్టబయలైందన్నారు. గతంలో పాలమూరు ప్రాజెక్టుపై రైతులతో ఏపీ రిట్ వేయించి స్టే తెచ్చుకుందని గుర్తు చేశారు. కాంగ్రెస్ సర్కార్ విచారణార్హత లేని పిటిషన్ వేసి రాష్ట్రానికి అన్యాయం చేసిందని ఆరోపించారు. తెలంగాణ నీటి హక్కులను ఏపీకి ధారాదత్తం చేస్తూ రేవంత్ రెడ్డి ద్రోహం చేస్తున్నారని విమర్శించారు.

“రిట్ ఉపసంహరించుకుని సివిల్ సూట్ ఫైల్ చేస్తామని తెలంగాణ ప్రభుత్వం అంటోంది. దీంతో పోలవరం - నల్లమల సాగర్ ప్రాజెక్టు కట్టుకోవడానికి ఏపీకి గడువు ఇచ్చినట్లైంది. నాలుగు రాష్ట్రాల వాదనలు వినడమనేది ఏళ్లు గడిచినా ముగియని కథే. ఈలోగా ఏపీ ప్రభుత్వం ప్రాజెక్టు పనులను పూర్తి చేసుకుంటుంది. తెలంగాణ నీటి హక్కులను కాలరాస్తూ ఏపీ నీళ్లు తరలించుకుపోతుంది. సుప్రీంకోర్టులో బలహీన రిట్.. సంక్రాంతి వేళ చంద్రబాబుకు రేవంత్ ఇచ్చిన గిఫ్ట్. టెండర్ చివరి తేదీ తర్వాత కోర్టుకు వెళ్లి నల్లమల సాగర్‌కు పరోక్షంగా రేవంత్ అంగీకరించారు. పసలేని రిట్ వేసి సంపూర్ణంగా నల్లమల సాగర్‌కు మద్దతు ఇచ్చారు. పంచాయితీలు, కోర్టులు వద్దు.. చర్చించుకుందామన్న రేవంత్ మాటల ఆంతర్యమేంటి? తెలంగాణ నీటి హక్కులను గుంపగుత్తగా ఏపీకి అప్పజెప్పడమేనా చర్చల లక్ష్యం. రేవంత్ రెడ్డి.. గురు దక్షిణ కోసం ద్రోహం చేస్తుంటే బీఆర్ఎస్ చూస్తూ ఊరుకోదు. రేవంత్ రెడ్డి దుర్మార్గాన్ని ప్రజాక్షత్రంలో ఎండగడతాం. తెలంగాణ నీటి హక్కుల కోసం పోరాడుతాం” అని హరీశ్ రావు తెలిపారు.

## యూటర్న్ తీసుకుని సూచీలు రయ్ రయ్..

మొదటి పేజీ తరువాయి

ఆయన చేసిన వ్యాఖ్యలు మార్కెట్‌లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి.

భారత్- అమెరికా కీలక భాగస్వాములని సెర్గియో వ్యాఖ్యానించారు. మిత్రులన్నాక అభిప్రాయ భేదాలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జనవరి 13న ఇరు దేశాల మధ్య తదుపరి దశ వాణిజ్య చర్చలు ఉంటాయని చేసిన వ్యాఖ్యలు మార్కెట్‌కు బూస్ట్ ఇచ్చాయి. దీంతోపాటు సిలికాన్ సరఫరా కోసం అమెరికా నేతృత్వంలో వ్యూహాత్మకంగా ఏర్పాటైన ప్యాక్స్‌సిలికాన్ కూటమిలోకి భారత్‌ను ఆహ్వానిస్తున్నట్లు పేర్కొనడం పాజిటివ్ సెంటిమెంట్‌కు కారణమైంది. దీంతో ఐదు రోజుల వరుస నష్టాల నుంచి మార్కెట్‌లు గట్టెక్కాయి. సెన్సెక్స్ కనిష్ఠాల నుంచి దాదాపు 1100 పాయింట్ల మేర రికవర్ అయ్యింది.

### సూచీల గమనం ఇలా..

సెన్సెక్స్ ఉదయం 83,435.31 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 83,576.24) నష్టాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 82,861.07 వద్ద కనిష్ఠాన్ని తాకింది. సెర్గియో గోర్ ప్రకటన తర్వాత లాభాల బాట పట్టిన సూచీ.. ఇంట్రాడేలో 83,962.33 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 301.93 పాయింట్ల 83,878.17 వద్ద ముగిసింది. 25,473.40 వద్ద కనిష్ఠాన్ని తాకిన నిఫ్టీ.. ఇంట్రాడేలో 25,813.15 వద్ద గరిష్ఠానికి చేరుకుంది. చివరికి 106.95 పాయింట్ల లాభంతో 25,790.25 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 90.16గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టాటా స్టీల్, ఏషియన్ పెయింట్స్, ట్రెంట్, ఎస్‌బీఐ, హిందుస్థాన్ యూనిలీవర్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. ఇన్ఫోసిస్, బజాజ్ ఫైనాన్స్, బీఈఎల్, ఎల్‌అండ్‌టీ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్లు మాత్రమే నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 63.02 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు రికార్డు స్థాయిలో 4,589 డాలర్ల వద్ద కొనసాగుతోంది. 15న సెలవు: మహారాష్ట్రలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో స్టాక్ మార్కెట్‌కు ఈ నెల 15వ తేదీన సెలవు రానుంది. ఈక్విటీ, డెరివేటివ్స్, కమొడిటీ, ఎలక్ట్రానిక్ గోల్డ్ రిసీట్స్ కార్యకలాపాలు నిలిచిపోనున్నాయని ప్రధాన స్టాక్ ఎక్స్ఛేంజీలైన బీఎస్ఈ, ఎన్ఎస్ఈ వెల్లడించాయి.


## రాజకీయ పార్టీగా ఉండేందుకు వైకాపాకు అర్హత లేదు: పార్థసారథి

మొదటి పేజీ తరువాయి

అమరావతి: తిరుమలలో వైకుంఠ ద్వారా దర్శనాలు చక్కగా నిర్వహించామని ఏపీ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. సోమవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. దర్శనాలు సమర్థంగా నిర్వహించామనే విషయాన్ని వైకాపా తట్టుకోలేపోతుందని విమర్శించారు. తిరుమలలో అపవిత్రం జరిగిందని దుష్ప్రచారం చేసేందుకు కుట్ర పన్నారని మండిపడ్డారు. కుట్రలు పన్నినవారంతా పోలీసులకు చిక్కారని, నిందితులు భూమన కరుణాకర్‌రెడ్డి అనుచరులని తిరుపతిలో చెప్పుకొంటున్నారని తెలిపారు.

## పండుగ రద్దీ వేళ 12 జన్‌సాధారణ్ ప్రత్యేక రైళ్లు.. రూట్.. టైమింగ్స్ ఇవే!

మొదటి పేజీ తరువాయి



సంక్రాంతి పండుగ రద్దీ నేపథ్యంలో రైల్వే అధికారులు మరికొన్ని ప్రత్యేక రైళ్లను అందుబాటులోకి తెచ్చారు. విశాఖ-విజయవాడ మధ్య 12 జన్‌సాధారణ్ (అన్ రిజర్వ్‌డ్) రైళ్లను నడుపుతున్నట్లు ప్రకటించారు. జనవరి 12, 13, 14, 16, 17, 18 తేదీల్లో ఈ రైళ్లు సర్వీసులందించనున్నాయి. విశాఖ - విజయవాడ జన్‌సాధారణ్ ఎక్స్‌ప్రెస్ (08567) రైలు నిర్ణీత తేదీల్లో విశాఖలో ఉదయం 10 గంటలకు బయల్దేరి సాయంత్రం 4 గంటలకు విజయవాడ చేరుకోనుంది. అలాగే, విజయవాడ - విశాఖ ప్రత్యేక రైలు (08568) విజయవాడలో సాయంత్రం 6.30 గంటలకు బయల్దేరి రాత్రి 12.35 గంటలకు విశాఖ చేరుకోనుంది. ఈ ప్రత్యేక రైళ్లు దువ్వాడ, అనకాపల్లి, యలమంచిలి, తుని, అన్నవరం, సామర్లకోట, రాజమండ్రి, నిడదవోలు, తాడేపల్లిగూడెం, ఏలూరు, గన్నవరం స్టేషన్ల మీదుగా రాకపోకలు కొనసాగించనున్నాయి.

# చైనా మాంజా తగిలి ఏఎస్ఐ మెడకు తీవ్రగాయం!

మేకార్తి దినపత్రిక జనవరి 13 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

పోలీసులు హెచ్చరిస్తున్న నిషేధిత చైనా మాంజా వాడకం ఏమాత్రం తగ్గడం లేదు. సంక్రాంతి పండగ నేపథ్యంలో వరస మాంజ ప్రమాదాలు వాహన దారులను భయాందోళనకు గురిచేస్తున్నాయి,మంగళవారం ఉదయం ఉప్పల్ లో చైనా మాంజా తగిలి ఏఎస్ఐ మెడకు తీవ్ర గాయం అయింది దీంతో అతనిని వెంటనే ఆసుపత్రికి తరలించారు.పోలీసుల వివరాల ప్రకారం.... నగరంలో నిషేధిత చైనా మాంజా మరోసారి ప్రాణాపాయాన్ని సృష్టించింది. సంక్రాంతి పండుగ వేళ




గాలిపటాలు ఎగరేసేందుకు వాడే ఈ ప్రమాదకరమైన దారం.. విధి నిర్వహణకు వెళ్తున్న ఒక పోలీస్ అధికారి ప్రాణాల మీదికి తెచ్చింది. నల్లకుంట పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న నాగరాజు.. చైనా మాంజా కారణంగా గొంతు కోసుకుపోయి తీవ్రంగా గాయపడ్డారు.నల్లకుంట పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న ఏఎస్ఐ నాగరాజు ప్రస్తుతం నాంపల్లిలో జరుగుతున్న నుమాయిష్ బందోబస్తు విధుల్లో ఉన్నారు. మంగళవారం ఉదయం ఆయన ఉప్పల్‌లోని తన నివాసం నుండి విధులకు హాజరయ్యేందుకు ద్విచక్ర వాహనంపై బయలుదేరా రు. ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సౌత్ స్వరూప్ నగర్ వద్దకు చేరుకోగానే.. గాలిలో వేలాడుతున్న చైనా మాంజా ఆయన గొంతుకు అకస్మాత్తుగా చుట్టుకుంది.వాహనం వేగంగా ఉండటం తో మాంజా గొంతులోకి బలంగా చొచ్చుకెళ్లింది. దీంతో ఆయన గొంతుకు తీవ్ర గాయమై రక్తస్రావం జరిగింది. వెంటనే అప్రమత్తమైన స్థానికులు, తోటి పోలీసులు ఆయనను ఎల్బీనగర్‌లోని కామినేని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయనకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు. అదృష్టవశాత్తూ ప్రాణాపాయం తప్పిందని.. ప్రస్తుతానికి ఆయన ఆరోగ్యం స్థిరంగా ఉందని డాక్టర్లు వెల్లడించారు.

# రోడ్ సేఫ్టీ కార్యక్రమం

మేకార్తి దినపత్రిక జనవరి 13 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



కమిషనర్ ఆఫ్ పోలీస్ సిద్దిపేట ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ~ా==×ఎజు—ాా×ఎజు రోడ్ సేఫ్టీ ప్రోగ్రాం లో భాగంగా సిద్దిపేట ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్ , ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్ పొన్నాల గ్రామంలో రోడ్ సేఫ్టీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసిపి మాట్లాడుతూ వాహనాలు దారులు అందరు కచ్చితంగా హెల్మెట్ ధరించవలెను, బెల్ట్ ధరించవలెనని అతివేగంగా వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి కావద్దని, మద్యం సేవించి వివాహనాలు నడపకూడదని ఒకవేళ మద్యం సేవించి ఈ వాహనాలు నడుపుతూ పట్టుపడితే పదివేల రూపాయల జరిమాణ విధించబడుతుందని రెండవసారి కూడా మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష కూడా విధించబడుతుందని చెప్పడం జరిగింది, ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ రోడ్డుపైన వాహనాలు నడిపేప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి యాక్సిడెంట్ గురైతే వారి కుటుంబ పరిస్థితి ఎలా ఉంటుంది అనే విషయం గురించి చెప్పడం జరిగింది . ఈ కార్యక్రమంలో కంబోజి రాములు అనే వ్యక్తి 2014వ సంవత్సరంలో యాక్సిడెంట్ గురై తృటిలో ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడి తన యొక్క కుడి కాలు కోల్పోవడం జరిగింది, యాక్సిడెంట్ గురైనప్పుడు తను అనుభవించిన బాధ తన కాలు కూలిపోయినప్పటి నుంచి ఇతను పడుతున్న అవస్థల గురించి తెలియజేయడం జరిగింది కావున ప్రతి ఒక్కరు వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు వహిస్తూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ వాహనాలు నడపాలని వారు సూచించారు. అలాగే ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది అందరూ కలిసి గ్రామస్తులతో రోడ్ సేఫ్టీ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది . ఈ కార్యక్రమంలో పొన్నాల గ్రామ సర్పంచ్ అమ్ముల వెంకటయ్య , ఉప సర్పంచ్ సృజన సంపత్ యాదవ్ , మరియు ఐఎ. ఐవీఎూ డాక్టర్ వినోద్ మరియు ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది, పొన్నాల గ్రామస్తులు, యువత పాల్గొన్నారు.

# జనగామ జిల్లాను రద్దు చేయడం జరగదు.

**- కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాజీ శాసనసభ్యులు.**

**- జనగామ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ.**

మేకార్తి దినపత్రిక జనవరి 13 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ జనగామ జిల్లాను రద్దు చేస్తున్నారని చెప్పడం జరిగింది, తన వాక్యాలను తీవ్రంగా ఖండిస్తూ.

8 సంవత్సరాలు అధికార పార్టీలో ఉండి ఈ ప్రాంత అభివృద్ధికి ఇలాంటి సహకారం అందించకపోగా ప్రభుత్వంలో ఎలాంటి ప్రతిపాదన లేనప్పటికీ జనగామ జిల్లా మారుతుందని ఎమ్మెల్యే చేస్తున్నా అబద్ధపు ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను. రానున్న మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని రాజకీయ లబ్ధి పొందే ప్రయత్నం చేస్తున్నారు. జిల్లా పోతుందని ప్రభుత్వంలో ఎలాంటి ప్రతిపాదన లేదు. కాబట్టి జనగామ జిల్లా పోయే ప్రసక్తి లేదు. గత ప్రభుత్వం జనగామ జిల్లాను ఇచ్చే విషయంలో ముందుకు రానందున స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు బిజెపి సిపిఐ సిపిఎం నాయకులు కలిసి ఉద్యమం చేస్తే ఆనాటి టిఆర్ఎస్ ప్రభుత్వం అనేక కేసులు ఉద్యమకారులపై పెట్టడం జరిగింది. నాపై రెండు కేసులు మరియు దాదాపు 43 మంది ఉద్యమ నాయకులపై అనేక కేసులు పెట్టి జైలు పాలు చేశారు. మీరు ఆనాడు ఎమ్మెల్సీగా ఉన్నందున మీ దగ్గరికి మేమంతా వచ్చి జనగామ జిల్లాకు సీఎంతో మాట్లాడి జిల్లా ఇప్పించమని కోరితే "మీరు ఎగతాళిగా మాట్లాడి జనగామ జిల్లా ఎలా వస్తుంది జిల్లా అవసరం ఏముంది ఇది సాధ్యం



కాని విషయం అని మమ్మల్ని అవమానపరచి పంపారు". మా ఉద్యమ ఉధృత్తికి తట్టుకోలేక జనగామ కంటే చిన్నదైన సిరిసిల్లకు జిల్లా ఇచ్చారు. కాబట్టి విధిలేక జిల్లాను ముఖ్యమంత్రి ప్రకటించారు. అధికార పార్టీలో ఉండి అవసరమైనప్పుడు జిల్లా కొరకు సహకరించని మీరు జిల్లా విషయంలో ఎలాంటి ప్రతిపాదనలు లేనప్పటికీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ప్రజలను కన్ఫ్యూజ్ చేసి ఓట్లు దండుకోవాలని దురుద్దేశంతో మీరు మాట్లాడుతున్నారు. ఎలాగో తెలంగాణ ఉద్యమంలో మీరు పాల్గొనలేదు అలాగనే జనగామ జిల్లా ఏర్పాటు ఉద్యమంలో పాల్గొనలేదు ఇక్కడ ప్రజలు శాంతిగా ఉంటే అల్లకల్లోలం సృష్టించడం కొరకు అబద్ధపు మాటలు మాట్లాడుతున్నారు. స్థానిక కాంగ్రెస్ మరియు ఇతర పార్టీల ఉద్యమంతో సాధించిన జనగాం జిల్లాను ఎట్టి పరిస్థితుల్లో మార్చడం జరగదు. ప్రజలు నిశ్చింతగా ఉండాలని కోరుతున్నాను. జనగామ జిల్లా ప్రజలకు జనగామ జిల్లా గానే ఉంటుంది ముఖ్యమంత్రి సహకారంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. రాజకీయ లబ్ధి కొరకు తప్పుడు ప్రచారాన్ని ఎమ్మెల్యే మనుకోవాలి.

# దుబ్బాక వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం.

మేకర్తి దినపత్రిక జనవరి.13 సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ పాపని స్వామి ప్రతినిధి.

సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం మంగళవారం దుబ్బాకలోని కోమటిరెడ్డి రజినీకాంత్ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి గారు, దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారు.ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన దుబ్బాక వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా కొంగరి రవి గారు, వైస్ చైర్మన్‌గా బొంగరం బాల్ రెడ్డి గారు. తొగుట మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్ రెడ్డి (అమర్), వైస్ చైర్మన్ కొంగరి నర్సింలు, మీరుదొడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మెర సంయుక్త శ్రీధర్ గుప్తా, వైస్ చైర్మన్ చెన్నై భూపాల్ గౌడ్, దౌల్తాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఐలాపురం కనకయ్య యాదవ్, వైస్ చైర్మన్ మద్దెల స్వామి గార్లు ప్రమాణ స్వీకారం చేశారు.సహా అన్ని మండలాలకు చెందిన మార్కెట్ కమిటీ



డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు ఈ సందర్భంగా జిల్లా మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి గారు మరియు మన ప్రియతమ నాయకులు చెరుకు శ్రీనివాస్ రెడ్డి . మాట్లాడుతూ ప్రతి కార్యకర్తను కాపాడుతూ వారికి గుర్తింపు ఉంటుందని .తెలియజేశారు.దుబ్బాక మున్సిపాలిటీ ఎన్నికల్లో అన్ని వార్డులలో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతోకైవసంచేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నూతన మార్కెట్ కమిటీ పాలకవర్గానికి అభినందనలు తెలియజేస్తూ, రైతుల సంక్షేమానికి అంకితభావంతో పనిచేయాలని సూచించారు రైతులతో సమన్వయం పెంచుకుని వారిసమస్యలను సత్వరమేపరిష్కరించాలని కోరారు. ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని అన్నారు

# రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులుగా గడ్డమీది ప్రసాద్ రెడ్డి

మేకర్తి దినపత్రిక జనవరి 13 గంభీరావుపేట మండల రిపోర్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులుగా గడ్డమీది ప్రసాద్ రెడ్డి మరియు పాలకవర్గాన్ని ఎన్నుకున్నారు ఎలక్షన్ ఆఫీసర్ లక్కిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రెడ్డి సంక్షేమ సంఘం ఎలక్షన్ నిర్వహించగా ఎలక్షన్ లో 107 పోలవగా అందులో రెండు చెల్లని ఓట్లు తీసివేయగా 105 ఓట్లు లెక్కించడం జరిగింది. ఈ లెక్కలో ప్రసాదరెడ్డికి 62 ఓట్లు రాగా కామెడీ సంజీవరెడ్డికి 43 ఓట్లు వచ్చాయి హెూరాహెూరీ పోరులో ప్రసాద్ రెడ్డి విజయం సాధించారని ఎలక్షన్ ఆఫీసర్ రాజేశ్వర్ రెడ్డి గారు ప్రకటించారు ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన రెడ్డి సంక్షేమ సంఘం కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలుపుతున్న మరియు నేను మీకు అందుబాటులో ఉండి సంఘాన్ని ముందు తీసుకుపోతానని ఆయన మాట్లాడారునాతోపాటు ఎన్నికైన పాలకవర్గానికి కూడా శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు



# క్యాలెండర్ ఆవిష్కరణ

మేకార్తి దినపత్రిక జనవరి 13 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



చేర్యాల మండలం ఆకునూరు గ్రామం ఇమ్మానియేల్ గాస్పల్ మందిరంలో స్థానిక సంఘ కాపరి రెవరెండ్ జి. హనోక్ , గిఫ్ట్ మినిస్ట్రీస్ రెవరెండ్ డాక్టర్ పి. డేవిడ్, సి బి సి ఆర్గనైజర్ కర్రోళ్ల నవజీవన్, మరియు సంఘ సేవకులు అందే విజయ్ కుమార్ కలిసి క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో పి .ప్రభుదాస్, దయానంద్, ఆశీర్వాదం, రవి రెడ్డి, కృపావరం, కోతి దాసు, పీటర్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నియమాలు పాటించండి.

మేకర్తి దినపత్రిక జనవరి 13 నిజం పెట్ మండల రిపోర్టర్ రాము.



మెదక్ జిల్లా నిజాంపేట మండల్ పరిధిలో కల్వకుంట గ్రామంలో స్థానిక పోలీస్ ఆఫీసర్ దయానంద్ ప్రకాష్ రోడ్డు భద్రత గురించి ప్రజలకు యోగులకు అవగాహన కల్పించారు రోడ్డు భద్రత నియమాలు పాటించండి. హెల్మెట్ తప్పనిసరిగా ధరించండి బండి నడుపుతూ సెల్ఫోన్ మాట్లాడుతూ బండి నడపడం వల్ల ప్రమాదకరం తాగి బండి నడపడం నేరం అందుకు 10.000రూపాయలు జరిమానా విధించబడును మరియు జైలు శిక్ష జరుగుతుంది నిదానమేప్రధానం రోడ్డు మీద వెళ్లేటప్పుడు మీకోసం మీ కుటుంబముఎదురుచూస్తుందని గుర్తుంచుకోండి.

# మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ నాగపురి రాజలింగం ని కలిసిన జనగాం నూతన ఐజజ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి లక్ష్మీనారాయణ

మేకార్తి దినపత్రిక జనవరి 13 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



బిజనగాం డీసీసీ అధ్యక్షురాలిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన లాకవత్ ధన్వంతి మరియు లక్ష్మీనారాయణ (పీసీసీ సభ్యుడు) మర్యాద పూర్వకముగా మాజీ ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ నాగపురి రాజలింగం ని మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నాగపురి కిరణ్ కుమార్ ని వారి స్వగృహం లో మర్యాపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా వారిని శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రస్తుతం జనగాం నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితులు మరియు రాబోయే మున్సిపల్, జడ్పీటీసీ,ఎంపీటీసీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయావకాశాలపై చర్చించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను, నాయకులను అందరిని సమన్వయం చేసి రాబోవు అన్ని ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించే దిశగా కృషి చేయాలని డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మి నారాయణ కి తగు సలహాలు,సూచనలు ఇచ్చిన జనగాం నియోజక వర్గ రాజకీయ భీష్మ చార్యులు నాగపురి రాజలింగం గౌడ్.

# పలు అభివృద్ధి కార్యక్రమాలకు .శంకుస్థాపన.

మేకర్తి దినపత్రిక జనవరి 13 సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ పాపని స్వామి ప్రతినిధి.



ఈరోజు దుబ్బాక పర్యటన సందర్భంగా ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు గౌరవనీయులు గడ్డం వివేక్ వెంకటస్వామి .యం.పి రఘునందన్ రావు .యం ఎల్ ఏ. కొత్త ప్రభాకర్ రెడ్డి. యస్ సి యస్.టి చైర్మన్ బక్కి వెంకయ్య. దుబ్బాక నియోజకవర్గం దుబ్బాక మున్సిపాలిటీ లచపేట్ ధర్మాజీపేట వార్డులో 7.8.9 కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారు కలిసి ధర్మాజీపేట లో పలు అభివృద్ధి పనులను శంకుస్థాపన చేశారు దుబ్బాక నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బురాని శ్రీకాంత్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.

అనంతరం ధర్మాజీపేట 7, 8, 9 వార్డుల అభివృద్ధి పనుల కోసం ఒక్కో వార్డుకు 50 లక్షల రూపాయల చొప్పున నిధులు మంజూరు చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో దుబ్బాక మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు నర్మేట యేసురెడ్డి, వనం రమేష్, ఆత్మ కమిటీ డైరెక్టర్ రమేష్ గౌడ్, రేకులకుంట డైరెక్టర్ బాస మధు, గట్టు శ్రీకాంత్, జనగామ విజయ్ కుమార్, బురాని మధు, ఆసిరిపతి నాగబాబు, ఆసిరిపతి రాజు, చింతల కుమార్, గట్టు ప్రశాంత్, బత్తుల రాకేష్, బురాని నరేందర్, బత్తుల దినేష్, కనికి నవీన్, కాజీ పురం భాను, కాస్తి అఖిల్, తలారి భూపాల్, ద్యాగల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి

మేకార్తి దినపత్రిక జనవరి 13 గంభీరావుపేట మండల రిపోర్టర్



మానసిక ఉల్లాసం కొరకు సంక్రాంతి సందర్భంగా దమ్మన్నపేట సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ మంగళవారం రోజు ప్రారంభించారు, ఆయన మాట్లాడుతూ మానసిక ఉల్లాసం కొరకు ఆటలు చాలా ముఖ్యమని దీనివల్ల ఆరోగ్యంగా ఉంటారని చదువుతోపాటు ఆటల పోటీలు కూడా ముఖ్యమని తెలిపారు చుట్టుపక్కల నుండి నాలుగు జట్లు పాల్గొంటాయని తెలిపారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి తో పాటు మాజీ మార్కెట్ చైర్మన్ హనుమంత రెడ్డి టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు వేణు మాజీ మార్కెట్ డైరెక్టర్ రాజిరెడ్డి చంద్రమౌళి జట్ల సభ్యులు పాల్గొన్నారు

# చిగురిస్తున్న (చేర్యాల) కొత్త ఆశలకు ఊపిరి పోదాం...

**- నాటి జిల్లాల విభజనలో ఆగమైన చేర్యాలకు కొత్త ఊపిరి పోదాం.! చేర్యాలను రెవెన్యూ డివిజన్ గా సాదిద్దాం..!!**

**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటనతో మొదలైన జిల్లాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా చేర్యాలకు పూర్వ వైభవం కోసం కృషి చేద్దాం.**

**- కాలోజీ నినాదం కవిత్వం మనకు ఆదర్శం కావాలి యువతరం ప్రజలు సంఘటితం కావాలి.**

**- నాటి పాలనలో ప్రముఖ పాత్ర పోషించిన హరీష్ రావు మెప్పు కోసమే చేర్యాలను అశాస్త్రీయంగా విభజించి సంతోషపడ్డారు.**

**- ప్రజా పాలన ప్రజా ప్రభుత్వంతో సాధ్యం చేసుకుందాం.**

**- జిల్లాల, డివిజన్ల మండలాల హేతుబద్ధీకరణ లో భాగంగా మన చేర్యాల రెవెన్యూ డివిజన్ కోసం కృషి చేద్దాం.**

మేకార్తి దినపత్రిక జనవరి 13 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

ఇటీవల శాసనసభ సమావేశాల సందర్భంగా రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారి జిల్లాల పునర్వ్యవస్థీకరణ చేస్తామని ప్రకటించిన నేపథ్యం లో రెవెన్యూ డివిజన్లో మండలాలు చేర్పులు మార్పులు అనే అంశంపై ప్రస్తావించిన సందర్భంలో మళ్లీ చేర్యాలకు రెవెన్యూ డివిజన్ అంశం తెరపైకి రావడం స్థానిక మన చేర్యాల కల సహకారం చేసుకునే సమయం వచ్చిందని దానికోసం ప్రజల హర్షం వ్యక్తం చేస్తున్న సందర్భంలో దీంతో చేర్యాల రెవెన్యూ డివిజన్ అంశంతో పాటు పాత నియోజకవర్గంగా ఉన్న ప్రాంతం కనుక భవిష్యత్తులో జరిగే నియోజకవర్గాల పునర్విభజన ఆలోచనతో గత వైభవం కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందని ప్రజల అభిప్రాయపడుతూన్నారు. పార్టీలకు అతీతంగా కృషిని కొనసాగించాలి. నియోజకవర్గ అభివృద్ధి కోసం పాటుపడాలి. జిల్లాల పునర్వ్యవస్థీకరణ చేపడతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి శాస్త్రీయ ఆలోచన నేపథ్యంలో సరిహద్దులు మార్చాలని ఒక నియోజకవర్గం రెండు, మూడు జిల్లాలో ఉందని ప్రజల నుండి విజ్ఞప్తులు వస్తున్న నేపథ్యంలో జిల్లాల శాస్త్రీయతకు నడుం బిగించిన వేళ వీటి అంశంపై రిటైర్డ్ జడ్జితో ఒక కమిషన్ ఏర్పాటు చేసి ఆరు నెలల కాల వ్యవధిలో ఒక సమగ్రమైన



రిపోర్టును రాష్ట్రవ్యాప్తంగా తిరిగి సేకరించిన తర్వాత ఒక నిర్ణయానికి రావడానికి ఆస్కారం ఉందని తెలపడం అదే విధంగా, వచ్చే బడ్జెట్ సమావేశాల సందర్భంగా శాసనసభ్యుల చర్చ సందర్భంగా సలహాలు, సూచనలు పరిగణలోకి తీసుకొని ఒక డ్రాఫ్ట నుసిద్ధం చేస్తామని చెప్పడంతో, మళ్లీ జనగామ నియోజకవర్గంలో భాగమైన చేర్యాలను గత వైభవం కోసం కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పాలి. గత వర్తమానమంతా పోరాటాలతో విరాజిల్లింది. 2016 నూతన జిల్లాల వ్యవస్థతో ఆగమైన చేర్యాలను కాపాడవలసిన అవసరం నేడు ఎంతైనా ఉందని చెప్పాలి. ఉమ్మడి వరంగల్ జిల్లాతో ఒక అనుబంధం కొనసాగి ఉద్యమ చరిత్ర ఆనవాళ్లు, తెలంగాణ ఉద్యమ నేపథ్యంలో ఒక చెరగని ముద్రను వేసింది. ప్రజా పోరాటాలకు నిలయంగా మారింది. ప్రముఖ కొమురవెల్లి క్షేత్రం తపాస్పల్లి రిజర్వాయర్ తో రైతాంగానికి మేలు చేయడంతో పాటు ఒక ఆధ్యాత్మికతకు పెట్టినిల్లుగా మారింది. అట్లాంటి గడ్డను గత ప్రభుత్వం విచ్చిన్నం చేసింది. ఇది కాదనలేని వాస్తవ సత్యం. పోరాడిన వారిపై అక్రమ కేసులు బనాయించింది. గత ఎమ్మెల్యే పాలనాపరమైన అక్రమాలతో ఈ ప్రాంతనికి తీవ్రమైన అన్యాయం జరిగిందని చెప్పాలి. మద్దూరు ఉమ్మడి మండలాన్ని హుస్నాబాద్ డివిజన్లో చేర్యాల ఉమ్మడి మండలాన్ని సిద్దిపేట డివిజన్లో భాగస్వామ్యం చేశారు. ప్రజలతో ముడిపడిన ప్రతి శాఖ పరమైన వ్యవస్థలను విచ్చినం చేసి సంతోషపడ్డారో తెలియదు గానీ, ఇక్కడి ప్రజల అవస్థలకు కారణమయ్యారు. ప్రజాబలం ఉందని ఆనాటి ప్రభుత్వ పెద్దలు ఈ ప్రాంతంపై కక్ష సాధింపులకు పాల్పడిన విషయం విధితమే, పట్టు వీడని విక్రమార్కుడు లాగా ఈ ప్రాంత ప్రజలు డివిజన్ అంశంలో పోరాటం ఏదో ఒక రూపంలో నేటికీ కొనసాగిస్తూనే ఉన్నారు. ఆనాటి 2023 అసెంబ్లీ ఎలక్షన్ సమయంలో పిసిసి అధ్యక్షుని హోదాలో నేటి ముఖ్యమంత్రి గారు కాంగ్రెస్ ను గెలిపిస్తే డివిజన్ చేస్తానని మాట ఇచ్చారు దాని కట్టుబడి నేటి ప్రజా ప్రతినిధులు ఎప్పటికప్పుడు రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదింపుల ప్రక్రియ కొనసాగుతున్న నాటి మాట నేటి జిల్లాల పునర్వ్యవస్థీకరణ సందర్భంగా తోడై, చేర్యాల రెవిన్యూ డివిజన్ కు సానుకూల దృక్పథం ఏర్పడింది. ఇది ప్రజా పాలన ప్రజా ప్రభుత్వంతో సాధ్యం చేయించుకోవాలి.

ప్రజల మద్దతు ప్రభుత్వంతో సంప్రదింపులు అన్ని రాజకీయ పార్టీల నాయకుల సబ్బండ ప్రజల తో కలిసి సమగ్రమైన రిపోర్టుతో ప్రజల ఆశయాలను ఆకాంక్షలను గుర్తించి ఈ ప్రాంత గత నష్టాలను, కష్టాలను గుర్తెరిగి చేర్యాల పూర్వ వైభవం తెచ్చేలా అందరం కృషి చేయాలి.

మీ...... గద్దల మహేందర్ చేర్యాల రెవెన్యూ డివిజన్ జేఏసీ అధికార ప్రతినిధి..

9963226580

# రెండేళ్లలో 9572 ఉద్యోగాలు భర్తీ చేశాం

**- మరో 7267 ఉద్యోగాల భర్తీ చివరి దశలో ఉంది**

**- త్వరలో మరిన్ని నోటిఫికేషన్లు ఇస్తాం**

**- ప్రభుత్వ హాస్పిటల్లలో ప్రతి పోస్టునూ రిక్రూట్ చేస్తాం**

**- ప్రతి పౌరునికి మెరుగైన వైద్య సేవలు అందిస్తాం**

**- ల్యాబ్ టెక్నీషియన్లకు నియామక పత్రాల అందజేత**

**- ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ**

**- ల్యాబ్ టెక్నీషియన్ ఉద్యోగాలకు ఎంపికైన 1257 మందికి నియామక పత్రాల అందజేత**

మేకార్తి దినపత్రిక జనవరి 13 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ చరిత్రలో మరో భారీ నియామక ప్రక్రియ పూర్తయింది. ఒకేసారి 1,257 మంది ల్యాబ్ టెక్నీషియన్లకు (గ్రేడ్-2) నియామక పత్రాలను అందజేసే బృహత్తర కార్యక్రమం మంగళవారం కోటిలోని ఉస్మానియా మెడికల్ కాలేజీ గ్రౌండ్స్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ..




రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్‌లతో కలిసి అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ.. గతంలో ఎన్నడూ లేని విధంగా వేగంగా ఈ నియామక ప్రక్రియను పూర్తి చేశామన్నారు. 2024 సెప్టెంబర్ 11న నోటిఫికేషన్ విడుదల చేయగా, 2025 నవంబర్ నాటికి నియామక ప్రక్రియను పూర్తి చేశామన్నారు. మొత్తం 23,323 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకాగా, 1257 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారని మంత్రి తెలిపారు. డీఎంఈ పరిధిలో 764, డీపీహెచ్‌లో 300, టీవీవీపీలో 180, ఎంఎన్‌జేలో 13 మందికి పోస్టింగ్స్ ఇచ్చామన్నారు. ఒకప్పుడు రోగి లక్షణాలను బట్టి వైద్యం చేసేవారు. కానీ నేడు రోగ నిర్ధారణ జరిగిన తర్వాతే చికిత్స ప్రారంభిస్తున్నారు. ల్యాబ్ టెక్నీషియన్లు ఇచ్చే రిపోర్టులే డాక్టర్లకు ప్రామాణికం. వైద్య వ్యవస్థకు మీరు కళ్ళు, చెవుల్లాంటి వారు. మీ రిపోర్టుల్లో కచ్చితత్వం ఎంతో ముఖ్యం. ఎన్ఏబీఎల్ ప్రమాణాలకు అనుగుణంగా ప్రభుత్వ ల్యాబ్స్‌ను తీర్చిదిద్దాల్సిన బాధ్యత ల్యాబ్ టెక్నీషియన్లు తీసుకోవాలి" అని మంత్రి పేర్కొన్నారు.

**రెండేళ్లలో 9572 ఉద్యోగాల భర్తీ**

నిరుద్యోగుల ఆకాంక్షలను నెరవేరుస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం గత రెండేళ్లలో 70 వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేసిందని మంత్రి గుర్తుచేశారు. ఒక్క ఆరోగ్య శాఖలోనే ఇప్పటివరకు 9,572 పోస్టులను భర్తీ చేశామని, మరో 7,267 పోస్టుల నియామక ప్రక్రియ వివిధ దశల్లో ఉందని తెలిపారు. ఆర్థిక శాఖ అనుమతి ఉన్న మరో 996 పోస్టులకు త్వరలోనే నోటిఫికేషన్ విడుదల చేస్తామని, అదనంగా 2,344 పోస్టుల భర్తీకి ప్రతిపాదనలు పంపామని మంత్రి స్పష్టం చేశారు.

**ఆరోగ్య తెలంగాణ లక్ష్యం**

తెలంగాణను ఆరోగ్య రాష్ట్రంగా మార్చేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని మంత్రి పేర్కొన్నారు. ఉస్మానియా నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన, ఆరోగ్యశ్రీ పరిమితి రూ.10 లక్షలకు పెంపు, ప్రతీ జిల్లాలో ఎన్‌సీడీ క్లినిక్స్, క్యాన్సర్ డే కేర్ సెంటర్లు, ట్రాన్స్‌జెండర్ల కోసం మైత్రి క్లినిక్స్, గాంధీ ఆసుపత్రిలో ఉచిత ఐవీఎఫ్ సేవలు అందుబాటులోకి తెచ్చామని వివరించారు. తెలంగాణ వైద్య విధాన పరిషత్‌ను సెకండరీ హెల్త్ కేర్‌గా మారుస్తున్నామని మంత్రి వెల్లడించారు.

త్వరలోనే నూతన హెల్త్ పాలసీని రూపొందించి, అమలు చేయబోతున్నామని మంత్రి తెలిపారు. ప్రజలకు సేవ చేసే అవకాశం ఉన్న ఆరోగ్యశాఖను సీఎం రేవంత్ రెడ్డి తనకు ఇచ్చారని, ఈ శాఖకు మంత్రిగా ఉన్నందుకు తనకు చాలా ఆనందంగా ఉందని మంత్రి వెల్లడించారు.

# ఇసుక సరఫరాలో టోకెన్ పద్ధతిని ఎత్తివేయాలి

**- యధావిధిగా పాత పద్ధతిలోనే ఇసుక అందించాలి**

**- ఆకునూరు బీఆర్ఎస్ నాయకుల డిమాండ్.**



మేకార్తి దినపత్రిక జనవరి 13 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

ఆకునూరు గ్రామంలో పెద్దవాగు నుండి గ్రామ ప్రజలు వినియోగించుకునే ఇసుక కు పెట్టిన టోకెన్ పద్ధతి ఆంక్షలు ఎత్తివేసి పాత పద్ధతిలోనే కొనసాగించాలని బీఆర్ఎస్ ఆకునూరు గ్రామ నాయకులు శనిగరం లక్ష్మణ్, జంగిటి భిక్షపతి, మల్లమారి నవీన్ కుమార్, ముచ్చాల వంశీ డిమాండ్ చేశారు. మంగళవారం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ 10 సంవత్సరాల పాలనలో గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎలాంటి ఆంక్షలు లేకుండా సరఫరా కొనసాగించామని గుర్తు చేశారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే టోకెన్ పద్ధతిని పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. గ్రామ పరిధిలో ఉన్న గృహ నిర్మాణాలు, ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు, ఇతర ప్రజల అవసరాల కోసం వినియోగించుకునే ఇసుకకు ఎన్నడూ లేని విధంగా ఆంక్షలు పెట్టి లబ్ధిదారులను గ్రామ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే ఈ సమస్యపై అధికార పార్టీ నాయకులు, అధికారులు తక్షణమే స్పందించి టోకెన్ పద్ధతిని రద్దుచేసి యధావిధిగా పాత పద్ధతిలోనే ఇసుక రవాణా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై ఇటీవల జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో ఉన్నతాధికారులతో మాట్లాడి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.

# ఇరిగేషన్ అధికారులకు రైతులు వినతి పత్రం...

మేకార్తి దినపత్రిక జనవరి 13 గంభీరావుపేట మండల రిపోర్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లోని సింగసముద్రం పెద్ద కాలువ ఆయకట్టు కింద ఉన్న రైతులు వేసవి పంట సాగు కోసం నీటి విడుదల చేయాలని అధికారులకు వినతి పత్రం అందజేశారు, పెద్ద కాలువ కింద ఉన్న దాదాపు 2000 నుంచి 3000 ఎకరాలకు నీటి విడుదల చేయాలని ఇప్పటికే కొంతమంది రైతులు దుక్కులు దున్నారని నీరు అందక ఎండిపోతున్నాయని పూర్తిస్థాయిలో ఎగువ మానేరులో నీరు ఉన్నప్పటికీ పెద్ద కాలువ కింద ఉన్న రైతులకు పంట పొలాలకు నీరు అందుతా లేదని ఇరిగేషన్ అధికారులు పంట సాగు కొరకు నీరు అందేలా చూడాలని వినతిపత్రం అందజేశారు..

**పూర్తిస్థాయి నీటిమట్టం ఉన్న గంభీరావుపేట పెద్ద కాల్వ కింద ఉన్న రైతులకు నిరాశే**

మే జూన్ లో పూర్తిస్థాయి ఎగువ మానేరు పూర్తిస్థాయిలో నీరు ఉన్నప్పటికీ పెద్ద కాల్వ కింద ఉన్న దాదాపు రెండు మూడు వేల ఎకరాలకు ఇప్పటివరకు నీరు అందక దుండిన దుక్కులు ఎండి పోతున్నాయ జనవరి 10 తారీకు దాటిన నీళ్లు లేక రైతన్నలు లేటుగా బోరు బావుల దగ్గర నారు పోశారు అప్పర్ మానేరు పెద్ద కాలువ కింద గత ప్రభుత్వం పూర్తిస్థాయిలో పంటలు ఎండిపోకుండా నీరు అందించినప్పటికీ ఇప్పుడు మాత్రం రైతులకు నీరు అందక సాగు ముందుకు సాగక నీటి కోసం ఎదురుచూస్తున్నారు పెద్ద కాల్వఎగువ మానేరు నీరు ఎక్కువైనప్పుడు దాని గుండా పెద్ద కాలువ గుండా గంభీరావుపేట పొన్నాలపల్లి లక్ష్యం పూర్ గ్రామాలతో పాటు ఎల్లారెడ్డిపేట వరకు ఈ కాలువ ద్వారా పంట పొలాలకు నీరు అందుతుంది, ఇప్పటికైనా అధికారులు గానీ రాజకీయ నాయకులు గానీ ఆలోచించి కాల్వ ద్వారా పంట పొలాలకు మీరు అందేలా చూడాలని రైతులు కోరుకుంటున్నారు

**వెంకటాద్రి చెరువు నీటి విడుదల కోసం రైతుల ఎదురుచూపులు...**

గంభీరావుపేట మండలంలోని వెంకటాద్రి చెరువు కింద ఆయకట్టు నీటి విడుదల కొరకు రైతన్నలు ఎదురుచూస్తున్నారు చెరువు పూర్తిస్థాయిలో నీరు నిండినప్పటికీ నీటి విడుదల ఆలస్యం కావడంతో రైతన్నలు పంట పొలాలకు నీరు ఎప్పుడు వదులుతారు అని ఎదురుచూస్తున్నారు జనవరి 13వ తారీకు అయిపోతున్న నీటి విడుదల ఆలస్యం కావడంతో రైతన్నలు ఎప్పుడు వదులుతారోనని ఎదురుచూస్తున్నారు.

# గర్భిణీలకు ఏ.ఎన్.సీ చెకప్ లపై దృష్టి సారించాలి

**- అందుబాటులో ఉండాలి.. వైద్యం అందించాలి**

**- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**- వీర్నపల్లి పీహెచ్ సీ ఆకస్మిక తనిఖీ**

మేకార్తి దినపత్రి, జనవరి 13 సిరిసిల్ల జిల్లా ప్రతినిధి



గర్భిణీలకు ఏఎన్సీ చెకప్ లపై ప్రత్యేక దృష్టి సారించాలని, వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వీర్నపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పీహెచ్ సీ)లో మంగళవారం ఇంచార్జి కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఓపీ, వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టర్ తనిఖీ చేశారు. ఏ.ఎన్.సీ నమోదు, ఎన్.సీ.డీ స్క్రీనింగ్ టెస్టులపై ఆరా తీశారు. వ్యాక్సిన్ గది, ల్యాబ్, ఫార్మసీ, తదితర వాటిని పరిశీలించారు. మాట్లాడుతూ.. వైద్యులు, సిబ్బంది సమయ పాలన పాటించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ప్రభుత్వ వైద్యశాలల్లోనే ప్రసవాలు, చికిత్స పొందేలా వైద్య సిబ్బంది క్షేత స్థాయిలో గర్భిణీ స్త్రీల ఇంటింటికీ తిరిగి అవగాహన కల్పించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు, పరిసరాల పరిశుభ్రతపై వివరించి అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.

## కొత్తా తారలండీ.. డబ్ల్యూపీఎల్‌లో నయా మెరుపులు!

మేకార్తి దినపత్రిక జనవరి 13 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

లి టీ20 అంటేనే యువ క్రికెటర్ల ఫార్మాట్. పురుషుల్లో అయినా, మహిళల్లో అయినా టీ20 లీగ్స్ వర్ధమాన క్రీడాకారులు ప్రతిభను చాటుకోవడానికి గొప్ప వేదికలుగా నిలుస్తుంటాయి. భారత్‌లో ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) ఎంతమంది కుర్రాళ్లను వెలుగులోకి తెచ్చిందో లెక్కే లేదు. మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) కూడా అంతే. ఇప్పటికే మూడు సీజన్లతో అలరించిన డబ్ల్యూపీఎల్ (బ్రౌూ).. ఇప్పుడు నాలుగో సీజన్‌తో సందడి చేస్తోంది. తొలిసారి డబ్ల్యూపీఎల్ ఆడుతున్న క్రికెటర్లకు తోడు.. ఇప్పటికే లీగ్‌లోకి వచ్చినా, పెద్దగా సత్తా చాటుకోని అమ్మాయిలు.. ఈసారి తమదైన ముద్ర వేయడానికి సిద్ధమవుతున్నారు. ఇప్పటికే వారి మెరుపులు మొదలైపోయాయి.



# గోదాదేవి రంగానాథుల కళ్యాణ మహోత్సవం

- కళ్యాణం..వైభవోపేతం
- కలకుంట్ల రాజేశ్వరరావు వజ్రమ్మల ఆధ్వర్యంలో

మేకార్తి దినపత్రిక జనవరి 13 గంభీరావుపేట మండల రిపోర్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో ధర్మం–భక్తి సంప్రదాయాలకు నిలువెత్తు ప్రతీకగా ప్రసిద్ధ శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో మంగళవారం శ్రీరంగనాథుల––గోదాదేవి కళ్యాణ మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవోపేతంగా నిర్వహించారు. ఉదయం నుంచే ఆలయం భక్తులతో కిటకిటలాడి, ఆధ్యాత్మిక శోభతో అలరారింది. ఉదయం తొలుత గోదాదేవి 29వ, పాశురాల పఠణం, విష్ణు సహస్రనామం పారాయణం శ్రద్ధాభక్తులతో నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య శ్రీరంగనాథుల––గోదాదేవి కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించగా, పుష్పాలంకరణలు, మంగళవాయిద్యాల నాదం, మంత్రాల ధ్వనులతో ఆలయ ప్రాంగణమంతా భక్తిమయంగా మారింది. కళ్యాణాన్ని దర్శించుకునేందుకు మహిళలు, పిల్లలు సహా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి కనులారా స్వామి వారి కళ్యాణాన్ని వీక్షించారు. అనంతరం భక్తులు తీర్థ, ప్రసాదాలు స్వీకరించి అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు

# ఖమ్మం జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన ఖరారు

మేకార్తి దినపత్రిక, జనవరి ప్రతినిధి

ఈనెల 18న పాలేరు నియోజకవర్గంలో పర్యటించనున్న సీఎం రేవంత్ రెడ్డి



100 పడకల ఆసుపత్రికి,జీఎన్టియు ఇంజనీరింగ్ కళాశాల, నర్సింగ్ కళాశాలకు శంకుస్థాపన చేయనున్న సీఎం రేవంత్ రెడ్డి ముద్దులపల్లి మార్కెట్ యార్డును ప్రారంభించనున్న సీఎం రేవంత్ రెడ్డి మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ముద్దులపల్లిలో బహిరంగ సభ ప్లాన్ భారీగా జన సేకరణ చేసేందుకు ఏర్పాట్లు ఏర్పాట్లపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కసరత్తు అనంతరం ఖమ్మం లో జరిగే సీపీఐ శతజయంతి ఉత్సవాలకు హాజరుకానున్న ముఖ్యమంత్రి.

# ఢిల్లీ పోలీస్ పేరుతో డిజిటల్ మోసం

మేకార్తి దినపత్రిక, జనవరి ఢిల్లీ



ఢిల్లీ పోలీసులమని చెప్పుకుంటూ గుంటూరులో భారీ డిజిటల్ మోసానికి కొందరు కేటుగాళ్లు తెరతీశారు. కెనరా బ్యాంకులో హవాలా స్కామ్ జరిగిందని.. దానిపై మనీలాండరింగ్ కేసు నమోదైందని.. వారు విశ్రాంత పంచాయతీ కార్యదర్శి కె.రవిశంకర్‌ను భయపెట్టారు. డిజిటల్ అరెస్టు పేరుతో అతని నుంచి 12.50 లక్షలు దర్జాగా దోచుకున్నారు.ఈనెల 4న జరిగిన ఈ సంఘటనలో బాధితుడు ఫిక్స్డ్ డిపాజిట్లు రద్దు చేసి, బంగారం కూడా తాకట్టు పెట్టేందుకు సిద్ధమవుతుండగా అతని కుమారుడు విషయాన్ని తెలుసుకున్నాడు. తండ్రి నుంచి కూపీ లాగి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీనిపై అరండల్‌పేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# చైనా మాంజా బారిన పడి వృద్ధ మహిళకు తీవ్ర గాయాలు

మేకార్తి దినపత్రిక జనవరి రంగారెడ్డి జిల్లా:హైదరాబాద్



కమిషనరేట్ పరిధిలోని మీర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. అల్మాస్‌గూడ ప్రధాన రహదారిపై రోడ్డుప్రక్కన నడుచుకుంటూ వెళ్తున్న యాదమ్మ (వయసు సుమారు 70 సంవత్సరాలు) అనే వృద్ధ మహిళకు అకస్మాత్తుగా చైనా మాంజా కాలికి చుట్టుకుంది. ఈ ఘటనలో ఆమె కాలు తీవ్రంగా కోసుకుపోయి భారీగా రక్తస్రావం జరిగింది. ఘటనను గమనించిన స్థానికులు వెంటనే స్పందించి గాయపడిన వృద్ధురాలిని సమీపంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె అక్కడ చికిత్స పొందుతున్నట్లు సమాచారం. నిషేధిత చైనా మాంజా వినియోగం వల్ల ప్రజల ప్రాణాలకు తీవ్ర ముప్పు ఏర్పడుతున్నప్పటికీ, ఇలాంటి ఘటనలు తరచూ జరుగుతుండటంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చైనా మాంజా విక్రయాలు, వినియోగంపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# దుబ్బాక వార్డుల్లో సీసీ రోడ్లు,సీసీ డ్రెయిన్ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి, స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ.

సిద్దిపేట జిల్లా: ముత్యం రెడ్డి



దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని లచ్చపేట,దుబ్బాక10, 11, 13 14 వార్డుల్లో సీసీ రోడ్లు మరియు సీసీ డ్రెయిన్ నిర్మాణ పనులకు దుబ్బాక శాసనసభ్యులు శ్రీ కొత్త ప్రభాకర్ రెడ్డి, మంత్రి వివేక్ వెంకటస్వామి గారితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునాథ్ రావు, ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా చర్యలు పకడ్బందీగా చేపట్టాలి

- బ్లాక్ స్పాట్స్ గుర్తించి నియంత్రణ చర్యల ప్రణాళిక సిద్ధం చేయాలి
- ప్రతి నెలలో రోడ్ సేఫ్టీ సమావేశం నిర్వహిస్తాం
- నో హెల్మెట్.. నో పెట్రోల్ పక్కాగా అమలు చేయాలి
- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
- ఎస్పీ, వివిధ శాఖల అధికారులతో ఐడీఓసీలో రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశం



మేకార్తి దినపత్రిక, జనవరి 13 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

రోడ్డు భద్రతా చర్యలు పకడ్బందీగా చేపట్టాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. రోడ్డు సేఫ్టీ కమిటీ సమావేశాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం ఆర్ అండ్ బీ, నేషనల్ హైవేస్, పీ ఆర్, పోలీస్, ట్రాన్స్ పోర్ట్, వైద్య, ఎక్సైజు, విద్య, ఆర్టీసీ తదితర శాఖల అధికారులతో రోడ్డు సేఫ్టీ కమిటీ ఛైర్ పర్సన్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా గతనెలలో నిర్వహించిన రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశం సందర్భంగా చర్చించిన అంశాలపై సమీక్ష చేశారు. రవాణా, ఆర్ అండ్ బీ, నేషనల్ హైవేస్, పోలీస్ శాఖ సంయుక్తంగా చేసిన క్షేత్రస్థాయి పరిశీలనపై ఆరా తీశారు. సిద్దిపేట నేషనల్ హైవే, వేములవాడ– కోరుట్ల మార్గం, కరీంనగర్– కామారెడ్డి మార్గం, సిరిసిల్ల –– కరీంనగర్ మార్గంలో గుర్తించిన బ్లాక్ స్పాట్స్ వద్ద రంబుల్ స్ట్రిప్స్, సోలార్ సిగ్నల్స్, సైన్ బోర్డ్స్, రోడ్ల మరమ్మతు, కనెక్టింగ్ రోడ్ల కోసం పక్కా ప్రణాళిక తయారు చేసి, వచ్చే సమావేశంలో దానికి సంబంధించిన, అభివృద్ధి పనుల వివరాలను తెలుపాలని ఆదేశించారు. అలాగే పై రహదారుల్లో స్పీడ్ గన్స్, సీసీ కెమెరాల ఏర్పాటుకు ఆయా శాఖల అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, ఇప్పటికే ఉన్న వాటిని మరోసారి పరిశీలించాలని సూచించారు.

### ఫ్లెక్సీలు ఏర్పాటు చేయించాలి

జిల్లాలోని అన్ని పెట్రోల్ బంక్ లలో కచ్చితంగా నో హెల్మెట్ .. నో పెట్రోల్ అమలు చేయాలని, ద్విచక్ర వాహనదారులకు అవగాహన కల్పించేందుకు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ప్రతి బంకు యజమాని సామాజిక బాధ్యతగా దీనిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎక్కువ రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువ మరణాలు, క్షతగాత్రులు అవుతుంది ద్విచక్ర వాహనదారులేనని స్పష్టం చేశారు. తమ, కుటుంబ సంరక్షణ కోసం హెల్మెట్ తప్పకుండా ధరించాలని సూచించారు. పరిమితికి మించి విద్యార్థులను, ప్రయాణీకులను తరలిస్తున్న ఆటోలు, బస్సులను తనిఖీ చేయాలని, ఓవర్ లోడ్ తో వెళ్ళే సరుకు వాహనాలపై దృష్టి సారించాలని రవాణా శాఖ అధికారులను ఇంచార్జి కలెక్టర్ ఆదేశించారు. రోడ్డు ప్రమాద బాధితులకు అత్యవసర వైద్య సదుపాయం, క్షతగాత్రులను హాస్పిటల్ కు తరలించి ప్రాణాలు కాపాడే వారికి రహవీర్ అర్థిక సహాయంపై సమీక్ష చేశారు.

### అరైవ్.. అలైవ్ అమలు

జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అరైవ్.. అలైవ్ జిల్లాలో 10 రోజులపాటు అమలు చేస్తామని ఎస్పీ మహేష్ బీ గీతే తెలిపారు. ఇందులో భాగంగా ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రత నియమాలు పై అవగాహన కల్పించేందుకు వ్యాస రచన, క్విజ్, ఇతర పోటీలు విద్యార్థులకు, యువతకు నిర్వహిస్తామని వివరించారు. సిరిసిల్ల, వేములవాడలో ప్రధాన రోడ్లపై ఆక్రమణలు తొలగించాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. బ్లాక్ స్పాట్స్, ఇతర రద్దీ స్థలాల్లో బారికేడింగ్ చేయిస్తామని తెలిపారు. సమావేశంలో ఆర్టీఏ సభ్యుడు సంగీతం శ్రీనాథ్, ఈఈ ఆర్ అండ్ బీ నరసింహాచారి, డీటీఓ లక్ష్మణ్, ఈఈ పీఆర్ సుదర్శన్ రెడ్డి, నేషనల్ హైవే డీఈ అన్నయ్య, ఆర్ అండ్ బీ డీఈ శాంతయ్య, డీఈఓ వినోద్ కుమార్, జిల్లా వైద్యాధికారి రజిత, ఎక్సైజ్ అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా పౌర సరఫరాల అధికారి చంద్ర ప్రకాశ్, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, అన్వేష్, సిరిసిల్ల ఆర్టీసీ డీఎం ప్రకాష్ రావు తదితరులు పాల్గొన్నారు.

# దళితుల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ

- పదవి బాధ్యత స్వీకార సమావేశానికి దళిత కాంగ్రెస్ నేతల హాజరు.

మేకార్తి దినపత్రిక, జనవరి 14 హైదరాబాద్

హైదరాబాద్ హరిత హోటల్ ప్లాజాలో రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ నూతన అధ్యక్షులుగా కవంపల్లి సత్యనారాయణ గారి బాధ్యత స్వీకరణ ప్రిపరేషన్ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీమంత్రి మోత్కుపల్లి నరసింహులు జేబి రాజుగారు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ కుల బాంధవులకు హృదయపూర్వక నమస్సుమాంజలు తెలుపుతూ అనంతరం డా. కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎస్సీల హక్కులకు అనేకమైన సేవలు అందిస్తానని అలాగే ఎస్సీలకు ఏ ఇబ్బంది కలిగిన అవన్నీటికి సమాధానం చెప్పే విధంగా కృషి చేస్తానని ఎస్సీలకు రావలసిన ఉపాధి పథకాలు అతి త్వరలో వచ్చే విధంగా కృషి చేస్తానని మీ ప్రతి విషయాన్ని ముఖ్యమంత్రి గారి దగ్గరికి తీసుకెళ్లి ఎస్సీల హక్కులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూస్తానని ఎస్సీల అభివృద్ధి కి పాటు పడతానని ఒక శాసనసభ్యునిగ ఉన్నాను కాబట్టి సీఎం గారితో చెప్పి ప్రతి విషయంలో ఎస్సీలకు మంచి స్థానం



కల్పించే విధంగా కృషి చేస్తా ప్రతి ఒక్క కార్యకర్తను నాయకులను చురుకుగా పని చేసే ముఖ్య నాయకులను కాపాడుకునే విధంగా కృషి చేస్తాను ముఖ్యమంత్రి గారి దగ్గర ఎస్సీలకు హక్కులు మరియు ఎస్సీలకు రావాల్సిన వాటాలు కూడా వచ్చే విధంగా కృషి చేస్తానని మాట ఇచ్చారు మనమందరం ఎస్సీ డిపార్ట్మెంట్ తరఫున ఒక సైనికుల కాంగ్రెస్ పార్టీకి కంచుకోటల కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేస్తూ అధిష్టానం చెప్పిన విధంగా తూచా తప్పకుండా పార్టీ కొరకై అనునిత్యం భక్తి శబ్దలతో పనిచేయాలని చెప్పారు ఇక్కడకు వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో టీపిసిసి ఉపాధ్యక్షులు నమిండ్ల శ్రీనివాస్ టిపిసిసి స్టేట్ సీనియర్ వైస్ చైర్మన్ ఆర్గనైజేషన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ, పత్తి కుమార్, దెబ్బేట రమేష్,కొరనేల్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కొరివి అరుణ్, ఆరేపల్లి రాజేందర్, తిప్పర్తి శ్రీధర్, జలపల్లి నరేందర్, దుర్గం భాస్కర్ 33 జిల్లాల నాయకులు కార్యకర్తలు నాయకులు పాల్గొనడం జరిగింది.

# ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలి: జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతే

- జిల్లా వ్యాప్తంగా పది రోజుల పాటు రోడ్డు భద్రతపై అవగాహనా కార్యక్రమాలు.
- ప్రమాదాల్లో గోల్డెన్ అవర్ కీలకం ప్రథమ చికిత్సతోనే ప్రాణ రక్షణ, రోడ్ ప్రమాదాల్లో ప్రాణాలు కాపాడిన వారికి గుడ్ సమారిటన్ అవార్డులు.
- టీచర్ ప్రీమియం లీగ్ బహుమతుల ప్రధానోత్వవ కార్యక్రమానికి హాజరై బహుమతులు ప్రధానం చేసిన జిల్లా ఎస్పీ.



మేకార్తి దినపత్రిక, జనవరి రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టినవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం రోజున పట్టణంలోని ప్రభుత్వ కళాశాల మైదానంలో క్రీడాకారులకు,యువతకు,ఉపాధ్యాయులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించడం జరిగింది. అవగాహన పోస్టర్ ఆవిష్కరించి,యువత , క్రీడాకారులు, ప్రజలు,ఉపాధ్యాయులతో కలిసి రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.... హెల్మెట్ వినియోగం, సీటు బెల్ట్ ప్రాధాన్యత, డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాల గురించి యువతకు, క్రీడాకారులకు, ప్రజాలకు వివరించారు. రోడ్డు భద్రతా నియమాలను బాధ్యతగా పాటిస్తే చాలా వరకు రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని పేర్కొన్నారు. రోడ్డుపై పోలీసులు ఉన్నా లేకపోయినా వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు, నిబంధనలను కచ్చితంగా పాటించాలని, తమ ప్రాణ భద్రతతో పాటు ఇతరుల భద్రతకు కూడా సహకరించాలని జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్, ర్యాష్ డ్రైవింగ్, సెల్‌ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్, ఓవర్ లోడింగ్ వంటివి తీవ్రమైన ప్రమాదాలకు దారితీస్తాయని వివరించారు. ప్రస్తుత రోజుల్లో ప్రమాధాలు జరిగిన సందర్భాల్లో ప్రథమ చికిత్స సమయానికి అందక చాలా మంది మరణిస్తున్నరని, ఏదైనా ప్రమాదం సంభవించినప్పుడు గోల్డెన్ అవర్ ఉంటుందని ఆ గోల్డెన్ అవర్(గంట) సమయంలో సాధ్యమైనంత వరకు కష్టపడి ఆ వ్యక్తిని బతికించవచ్చని తెలిపారు. ప్రమాదాలు జరిగినప్పుడు క్షతగాత్రులకు ప్రథమ చికిత్స అందించి,హాస్పిటల్ కి తరలించి వారి ప్రాణాలు కాపాడడం ముఖ్యమని,రోడ్ ప్రమాదాల్లో ప్రజల ప్రాణాలు కాపాడిన వ్యక్తులకి అవార్డ్స్ మరియు రివార్డ్స్ అందించడం జరుగుతుందన్నారు. మంకు రాజయ్య సర్ స్మరకార్థం ఏర్పాటు చేసిన టీచర్స్ ప్రీమియం లీగ్ సీజన్–5. 1. మొదటి బహుమతి కొనరావుపేట కింగ్స్. 2. రెండవ బహుమతి సిరిసిల్ల సన్ రైజర్స్. మ్యాన్ ఆఫ్ ది సిరీస్ బోయిని సంతోష్(కొనరావుపేట

# నూతనంగా ఎన్నిక ఐన మార్కెట్ కమిటీ డైరెక్టర్ ని సన్మానించిన జంగపల్లి నాయకులు.

మేకార్తి దినపత్రిక, జనవరి 13 ముత్యం రెడ్డి ప్రతినిధి



సిద్ధిపేట జిల్లా, దుబ్బాక నియోజకవర్గం మిరుదొడ్డి మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మెన్, డైరెక్టర్ ల ప్రమాణ స్వీకార కార్యక్రమం మంగళవారం దుబ్బాక మండలం లో సిద్దిపేట జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్ వెంకట స్వామి ఆధ్వర్యంలో జరిగింది. మిరుదొడ్డి మండల మార్కెట్ కమిటీ డైరెక్ట్ గా జంగపల్లి కి చెందిన కాంగ్రెస్ నాయకులు మల్లిక్ మల్లేశం కి డైరెక్ట్ పదవి దక్కిన సందర్భంగా గ్రామ నాయకులు శాలువా కప్పి స్విట్లు తినిపించి ఘనంగా సన్మానం చేసారు. ఈ కార్యక్రమం లో గ్రామ నాయకులు గోవింద రెడ్డి, భూమయ్య, బిక్షపతి, శ్రీనివాస్ రెడ్డి, నర్సింలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలి

**- వైద్యులు, వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలి....... జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**



మేకార్తి దినపత్రిక

జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు, నర్సులు, వైద్య సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటిస్తూ అన్ని వేళల అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆదేశించారు. ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందేలా ఆసుపత్రి నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. సోమవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో మెడికల్ కాలేజీ, సంగారెడ్డి, జోగిపేట నర్సింగ్ కళాశాలలు, టీ-హబ్, , జోగిపేటలో నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులు, అవసరమైన వైద్య పరికరాలు (ఎక్విప్‌మెంట్) తదితర అంశాలపై సమీక్షించి పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆసుపత్రుల్లో వైద్యులు, వైద్య సిబ్బంది అన్ని వేళలా అందుబాటులో ఉండి రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని స్పష్టం చేశారు. ఆసుపత్రుల్లో అవసరమైన అన్ని రకాల మందులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని, మందులకు ఎలాంటి కొరత తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. రోగులకు అవసరమైన మందులను బయటకు రాయొద్దని స్పష్టం చేశారు. వైద్యులు, నర్సులు, సిబ్బంది హాజరు వ్యవస్థ పారదర్శకంగా ఉండేలా ఫేస్ రికగ్నిషన్ ఆధార్ బేస్డ్ విధానంలో జీతాల చెల్లింపు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ మురళీ కృష్ణ కు సూచించారు. సంగారెడ్డి నర్సింగ్ కాలేజీ భవన ప్రారంభానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు తక్షణమే పూర్తి చేయాలని టీజీఎంఐడీసీ ఈఈ రవీందర్ రెడ్డికి ఆదేశించారు. అదేవిధంగా జోగిపేటలో నిర్మాణంలో ఉన్న 150 పడకల ప్రభుత్వ ఆసుపత్రి మరియు నర్సింగ్ కళాశాల నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించి, పనులను వేగవంతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ మురళీకృష్ణ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. వసంత్ రావు, టీజీఎంఐడీసీ ఈఈ రవీందర్ రెడ్డి, తదితర అధికారులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రితో విద్యార్థులకు బహుమతులు అందజేత

మేకార్తి దినపత్రిక



ఈనెల 15వ తేదీన ఢిల్లీ పార్లమెంట్ హౌస్లో 8 మంది వర్గల్ జవహర్ నవోదయ విద్యార్థులు కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘవల్ చేతుల మీదుగా బహుమతులు అందుకోనున్నట్లు ప్రిన్సిపల్ దాసి రాజేందర్ తెలిపారు. గత 2025 ఫిబ్రవరిలో మహారాష్ట్ర, నాగపూర్ జిల్లా నవోదయ విద్యాలయంలో జరిగిన 26వ జాతీయ యువ పార్లమెంటరీ పోటీలలో అత్యుత్తమ ప్రదర్శన ఇచ్చినందుకుగాను ఎంపికైనట్లు ప్రిన్సిపల్ తెలిపారు ఇందులో పట్లోల అమర్నాథ్ ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం ఝరాసంగం ఉపాధ్యాయుడు రాయికోడ్ నివాసి కుమారుడు చిరంజీవి ఆదినాథ్ ఉన్నాడని తెలుపుటకు సంతోషిస్తున్నాను. 26వ జాతీయ యువ పార్లమెంటరీ పోటీలో అత్యుత్తమ ప్రదర్శన ప్రదర్శించి కేంద్రమంత్రి చేతుల మీదుగా బహుమతి అందుకునే శుభసందర్భంగా సంగారెడ్డి జిల్లా వీర శై వ లింగాయత్ సమాజం తరపున అధ్యక్షులు శుభాకాంక్షలు తెలియజేసినారు.

# యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణం పనులు వేగవంతం చేయాలి..

**- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళికా శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క**

మేకార్తి దినపత్రిక

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళికా శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, టి.జి.ఈ.డబ్ల్యూ.ఐ.డి.సి. ఎండి గణపతి లతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, టి.జి.ఈ.డబ్ల్యూ.ఐ.డి.సి. అధికారులతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామీణ ప్రాంత విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో విద్యను అందించి పోటీ ప్రపంచంలో నిలబడేలా తీర్చిదిద్దే ఉద్దేశంతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఎస్.సి.ఎస్.టి.బి.సి. రెసిడెన్షియల్ పాఠశాలలలా కాకుండా అందరికీ ఒకే చోట ఉమ్మడి కుటుంబంలా సకల సౌకర్యాలతో పాఠశాలలను ప్రతిష్టాత్మకంగా నిర్మించడం జరుగుతుందని, రాష్ట్ర వ్యాప్తంగా 79 పాఠశాలలు మంజూరు కాగా 76 పాఠశాలలకు టెండర్లు పూర్తి కాబడి 18 పాఠశాలల్లో పనులు మొదలు పెట్టడం జరిగిందని తెలిపారు. ఆయా జిల్లాల కలెక్టర్లు ప్రతి వారం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్



రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణ పురోగతిపై సమీక్ష నిర్వహించాలని, ప్రతి నెలలో కనీసం ఒకసారి పాఠశాలల నిర్మాణాన్ని ప్రత్యక్షంగా తనిఖీ చేయాలని తెలిపారు. పాఠశాలలు నిర్మాణంలో ఉన్న చోట పనితీరు పురోగతిపై డాష్ బోర్డు ఏర్పాటు చేయాలని, తద్వారా ప్రభుత్వం ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవడం సులభతరం అవుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్లు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణంపై ప్రత్యేక చొరవ తీసుకొని, వచ్చే విద్యా సంవత్సరం నాటికి రాష్ట్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలలో విద్యతో పాటు క్రీడలు, సమాజంలో సవాళ్లను ఎదుర్కొనే విధంగా పర్సనాలిటీ డెవలప్మెంట్ తదితర అంశాలలో విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 2 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు మంజూరు కాగా, జుక్కల్ నియోజకవర్గం మద్నూర్ మండలం, ఎల్లారెడ్డి నియోజక వర్గంలో లింగం పేట మండలం మోతే గ్రామంలో సంబంధిత పాఠశాలలకు భూమిని కేటాయించడం జరిగిందని, టెండర్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని తెలిపారు.

# శ్రీవారి రథయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్

మేకార్తి దినపత్రిక



సంగారెడ్డి పట్టణంలో వైకుంఠపురం ఆలయ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన శ్రీవారి రథయాత్రలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంగారెడ్డి చౌరస్తా నుంచి వైకుంఠపురం ఆలయం వరకు కళాకారుల ఆటపాటలతో, దారి పొడవున రంగుల హరివిల్లులు వేస్తు రథయాత్ర కొనసాగింది. పట్టణమంతా భక్తి వాతావరణం నెలకొంది. శ్రీవారి కృపతో ప్రజలందరికీ సుఖశాంతులు కలగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

ఎమ్మెల్యే వెంట మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, విజేందర్ రెడ్డి, చింత సాయినాథ్, మాజీ జడ్పీటీసీ కొండల్ రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి, శ్రవణ్ రెడ్డి, జలందర్, గొల్ల ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

## మండల కేంద్రమైన టేక్మాల్ గ్రామంలో పార్లమెంట్ మెంబర్ వాయ్ నాడ్ ప్రియాంక గాంధీ గారి జన్మదినం టేక్మాల్ మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినది

మేకార్తి దినపత్రిక



ఈ కార్యక్రమంలో టేక్మాల్ గ్రామ సర్పంచ్ టిమ్మి గారి సుధాకర్ టేక్మాల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు నిమ్మ రమేష్ మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ మాజార్ టేక్మాల్ మాజీ సర్పంచ్ ఆకులపల్లి పాపయ్య టేక్మాల్ టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ భక్తుల కిషోర్ కోఆపరేటివ్ మాజీ డైరెక్టర్ ఆశిలి సాగర్ బోడగట్టు ప్రస్తుత సర్పంచ్ భూమ్ రెడ్డి టేక్మాల్ గ్రామ వార్డు మెంబర్లు వీరశైవ లింగాయత్ అధ్యక్షులు చల్లా అనిల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మరియు యువకులు యువ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది

## వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాల ప్రకారం కరెంటు 200 యూనిట్ల ఇవ్వడం జరిగింది.

**- లబ్ధిదారులకు బాండ్ పేపర్**

మేకార్తి దినపత్రిక





బాండ్లిరేగోడు గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో మరియు పెద్దలు వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ గారి ఆధ్వర్యంలో ఇచ్చిన హామీలలో భాగంగా నెరవేర్చినాము కావున 200 యూనిట్లు కరెంటు ఇవ్వడం జరిగింది 200 యూనిట్లకు సంబంధించిన బాండ్ పేపర్లను లబ్ధిదారులకు ఇవ్వడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మన్నే విజయభాస్కర్ దొర రేగోడు గ్రామ సర్పంచ్ పర్వీన్ సుల్తానా చోటు బై ఉప సర్పంచ్ దుద్దాల ధనలక్ష్మి మల్లికార్జున్ గ్రామ పెద్దలు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పుట్టి దుర్గయ్య కుమ్మరి ప్రభాకర్ చిదిరే కృష్ణ వట్పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కల్లేటి శ్రీధర్ గుప్తా వట్పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఫాజిల్ వార్డ్ మెంబెర్స్ అవుసలి రమేష్ గొల్ల భాస్కర్ మున్నూరు హనుమంతు మచుకురి రమేష్ మోతి మోహన్ సంఘీ యాదయ్య కారోబార్ హరీష్ మెతుకు చారి రాయిపల్లి రమేష్ మరియ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## పెద్ద ఎడ్గి ఐక్యత యూత్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు..

మేకార్తి దినపత్రిక



కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలంలోని పెద్ద ఎడ్గి గ్రామంలో ఐక్యత యూత్ ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని 163వ స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. గ్రామ సర్పంచ్ అనిల్ ఆస్పత్వర్ ముఖ్యఅతిథిగా పాల్గొని స్వామి వివేకానంద ఫోటోని పూలమాలలతో సత్కరించారు. సర్పంచ్ అనిల్ కుమార్ మాట్లాడుతూ. వివేకానందుని ఆదర్శంగా తీసుకొని అతనికి యువత పట్ల ఉన్న అవగాహనను స్వామి వివేకానంద అవనిత్యాన్ని తెలియజేయడం జరిగింది. యువత సన్మార్గంలో నడుచుకోవాలని అన్నారు. చెడు స్నేహితులను, అలవాట్లకు దూరంగా ఉండాలని తెలిపారు . కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఫయ్యూం ఖాన్ ఐక్యత యూత్ రవీందర్ శంషుద్దీన్, సందీప్ పండరి వినోద్ పవన్ రాజశేఖర్ శ్రీనివాస్ బాలు భజరంగ్ జ్ఞానేశ్వర్ గ్రామ యువకులు పెద్దలు తదితరు పాల్గొన్నారు.

## ముసాయిధను వ్యతిరేకించినందుకు బిజెపి కార్యకర్త పరిస్థితి..

మేకార్తి దినపత్రిక



కామారెడ్డి జిల్లా కేంద్రంలోనీ మున్సిపల్ ఆఫీస్ దగ్గర బిజెపి కార్యకర్త ముట్టడి చేస్తున్న సమయంలో పోలీసుల అతి ఉత్సాహం ఓటర్ లిస్టులో అవకతవకలు ఉన్నాయి అంటూ సోమవారం బిజెపి తరఫున కార్యకర్తలు మున్సిపల్ ముట్టడిని పిలుపునివ్వగా దాంట్లో భాగంగా బిజెపి కార్యకర్తలు మున్సిపల్ ఆఫీసులో ముట్టడించడానికి వెళ్లగా 35వ వార్డు ఇంచార్జ్ సంబంధించినటువంటి తుమ్మల రాకేష్ అనే కార్యకర్తను ఒక తీవ్రవాదిని లాక్కెళ్ళినట్టు లాకెళుతుండగా పక్కనే ఉన్నటువంటి పోలీస్ అధికారులు కూడా చోద్యం చూస్తూ కనీసం మానవత దృక్పథం చూపించని పోలీసులు కార్యకర్తను వీడ్చి వెళుతుండగా తన మర్మంగాలు దెబ్బ తగిలినాయి అంటూ హాస్పిటల్కు వెళ్లి ట్రీట్మెంట్ చేయించుకోవడం జరిగింది.

# మల్టీ పర్పస్ హాల్ నిర్మాణానికి మంత్రి ప్రతిపాదనలు

మేకార్తి దినపత్రిక



జోగిపేట పట్టణంలో బహదూర్ ఖాన్ మల్టీ పర్పస్ హాల్ నిర్మాణానికి రూ. 2.50 కోట్లు మంజూరు చేయాలని కోరుతూ మంత్రి దామోదర రాజనర్సింహ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. రెండు దశాబ్దాల క్రితం బహదూర్ ఖాన్ ఫంక్షన్ హాలును నిర్మించగా, గత ప్రభుత్వం ఫంక్షన్ హాలును కూల్చివేసింది. ఎలాంటి పనులు చేపట్టకుండా వదిలివేయడంతో మంత్రి మల్టీ పర్పస్ హాలు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపారు.

## ముగ్గుల పోటీలో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ షేక్ సాబేర బేగం గౌస్

మేకార్తి దినపత్రిక, జనవరి 13 ఎల్లారెడ్డిపేట ప్రతినిధి



ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్ గ్రామంలో పంచాయతీ పాలకవర్గము ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా మంగళవారం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు నగదు తో పాటు బహుమతులను అందించారు మొదటి విజేత తాడూరి రోజా రాణి కి 1500 రూపాయల పారితోషకంతో పాటు బహుమతిని అందించారు రెండవ బహుమతి పంతంగి కావ్య 1000 రూపాయల నగదు తో పాటు బహుమతి అందించారు మూడవ బహుమతిగా దుంపేనా నిమిషాకు 500 రూపాయలతో పాటు బహుమతిని అందించారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు నారాయణపూర్ గ్రామ సర్పంచ్ దొమ్మటి నర్సయ్య పంచాయతీ కార్యదర్శి ఎండి జాఫర్ ఉప సర్పంచ్ మధుసూదన్ రెడ్డి,వార్డు మెంబర్లు నారాయణపూర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బిజిలిపూర్ గ్రామంలో సీఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణి

మేకార్తి దినపత్రిక



ముఖ్యమంత్రి సహాయ నిధి కార్యక్రమంలో భాగంగా బిజిలిపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆరుగొండ సంగప్ప గారి సమక్షంలో మేడికుంద శివయ్య 60000/- రూ, ల చెక్కు వడ్ల రాణెమ్మ 41000/- చెక్కు అందించడం జరిగింది.
ఇట్టి కార్యక్రమంలో వార్డు మెంబర్లు భాగేష్ బట్టు లింగం, మల్లేశం,రజినీకాంత్ శంకర్,అనిల్,మల్లేశం,నర్సింలు అడివయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఫిబ్రవరి 17 నుంచి పదో తరగతి ప్రీ ఫైనల్ పరీక్షలు: డీఈఓ

మేకార్తి దినపత్రిక



సంగారెడ్డి జిల్లాలోని అన్ని ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులకు ఫిబ్రవరి 17 నుంచి 24 వరకు ప్రీ ఫైనల్ పరీక్షలు నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాల విద్యాశాఖ విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం ఈ పరీక్షలు జరుగుతాయని ఆయన పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయులు అందరూ ఈ షెడ్యూల్ను గమనించి, పరీక్షల నిర్వహణకు తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు.

# ఝరాసంగం గ్రామమం లో బుడుగా జంగం కాలోని లో బోర్

ఝరాసంగం ప్రతినిధి నమస్తే ఇందూర్ జనవరి 12



ఝరాసంగం మండలంలోని బుడగ జంగం కాలనీ లో ఎమ్మెల్యే నిధులతో ఎన్నికల హామీ ప్రకారం బోరు వేహించడం జరిగింది. కార్యక్రమంలో సర్పంచ్ వినోద బాలరాజ్ మాజీ సర్పంచ్ జగదీశ్వర్ గంలప్ప బి ఆర్ ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతు ప్రభుత్వం ప్రతిష్టాత్మక తీసుకువచ్చిన ఆయిల్ ఫామ్ చెట్లను నాటిన వట్టిపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి కొప్పుల లక్ష్మి శేషారెడ్డి

మేకార్తి దినపత్రిక



అల్లాదుర్గం మండల కేంద్రంలోని సీతానగర్ గ్రామంలో రైతు బాదేన తుకారం పొలంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ఆయిల్ ఫామ్ చెట్లను నాటిన వాట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి కొప్పుల లక్ష్మి శేషారెడ్డి అల్లాదుర్గం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల శేషారెడ్డి చెట్లను నాటి మొక్కలను పర్యవేక్షించారు ఏఈఓ నవీన్ కుమార్ ,జాన్సన్,ఫీల్డ్ మేనేజర్ రైతులు సోషల్ మీడియా కోఆర్డినేటర్ జైపాల్ ,సర్పంచ్ శోభ సంతోష్, రమేష్ ,వెంకటేష్ ,కవిత మరియు రైతులు పాల్గొన్నారు

# స్వామి వివేకానంద పాఠశాల రాయ్‌కోడ్ చౌరస్తా లో స్కూల్ యజమాన్యం స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు...




మేకార్తి దినపత్రిక
జయంతి సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పట్లోళ్ల విట్టల్ సర్ మరియు పాఠశాల యజమాన్యం అధ్వర్యం లో నూతనంగా ఎన్నికైనా వివిధ మండలలో వివిధ గ్రామ సర్పంచులకు అభినందన సభ ఏర్పాటు చేసి నూతన సర్పంచులకు శాలువ పూల మాలతో ఘనంగా సన్మానించి స్వామి వివేకానంద చిత్ర పటం తో ప్రైజ్ ప్యాడ్ బహుమతిగా ఇచ్చారూ., ఇట్టి కార్యక్రమమునకు రాయికోడ్ పీఎస్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ చైతన్య కిరణ్ మరియూ యువనాయకులు మాజీ యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఉదయ్ శంకర్ పాటిల్ గార్లు ముఖ్య అతిధులుగా హాజరయ్యరు...ఇట్టి కార్యక్రమములో పాఠశాల యజమాన్యం మరియు వివిధ గ్రామ సర్పంచులు,మీడియా మిత్రులు, విద్యార్థులు పెద్ద యెత్తున పాల్గొని స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు

# మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి..

**- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు**
**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

మేకార్తి దినపత్రిక
సోమవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి జిల్లాలోని మున్సిపల్ కార్పొరేషన్ మున్సిపాలిటీల ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికల నిర్వహణకు పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తుది ఓటరు జాబితా ప్రకటన, ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితా, తుది పోలింగ్ కేంద్రాల జాబితాను ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ప్రకటించి, ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎన్నికల నిర్వహణ కొరకు నోడల్ అధికారులు, జోనల్ అధికారులు, ఫ్లయింగ్, స్టాటిస్టిక్ సర్వేయలెన్స్ బృందాలు, సెక్టోరియల్ అధికారులు, నామినేషన్ స్వీకరణ కేంద్రాలు, ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాలు, ఎఫ్.ఎస్.టీ.
ఎస్.ఎస్.టి. ఎస్.ఓ. లకు శిక్షణ, స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటుకు అన్ని ఏర్పాట్లు చేసి, జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడాలని తెలిపారు. అంతకుముందు రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి మున్సిపల్ శాఖ కార్యదర్శి శ్రీదేవి తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు - కలెక్టర్లు, అదనపు



కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లతో ఫోటో ఓటరు జాబితా ప్రకటన, పోలింగ్ కేంద్రాల జాబితా ప్రకటన, మున్సిపల్ ఎన్నికల నిర్వహణ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల నిర్వహణ కొరకు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ నెల 12వ తేదీన ఫోటో ఓటరు తుది జాబితా ప్రకటించడం జరుగుతుందని, 13న పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితా ప్రకటన అనంతరం పోలింగ్ కేంద్రాల ఏర్పాటు పై అభ్యంతరాలు, ఫిర్యాదులను స్వీకరించి పరిశీలన, పరిష్కారం 16న పోలింగ్ కేంద్రాల తుది జాబితా ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్ ప్రచురణ కొరకు ప్రింటింగ్ ప్రెస్ లను గుర్తించడం వంటి పనులు పూర్తి చేయాలని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాచరణ జారీ లోగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు విక్టర్, మధుమోహన్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, ఆర్డిఓ వీణ,తహసీల్దార్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద జయంతి సందర్భంగా నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం విజయవంతం..

**-రక్తదానంలో కృషి చేస్తున్న సంస్థలకు జాతీయ పురస్కారాలను అందజేత**
**-147 యూనిట్ల రక్తసేకరణ**
**-రక్తదాతలను అభినందించిన జిల్లా సీనియర్ సివిల్ జడ్జ్ నాగరాణి,**
**-ఐవిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్తా**



మేకార్తి దినపత్రిక
కామారెడ్డి జిల్లా కేంద్రంలోని లక్ష్మీదేవి గార్డెన్స్ లో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం కామారెడ్డి రక్తదాతల సమూహం, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్) ల ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతం కావడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా సీనియర్ సివిల్ జడ్జ్,న్యాయ సేవాధికారిత సంస్థ కార్యదర్శి నాగరాణి,ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్,తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్తలు మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమయని తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం ఈ మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేసిన డాక్టర్ బాలు,జమీల్ హైమద్,డాక్టర్ వేద ప్రకాష్,డాక్టర్ పుట్ల అనిల్ కుమార్ ఎర్రం చంద్రశేఖర్,గంప ప్రసాద్ లను అభినందించడం జరిగింది. వివేకానంద జయంతిని పురస్కరించుకొని కామారెడ్డి రక్తదాతల 19వ వార్షికోత్సవం సందర్భంగా జాతీయస్థాయిలో రక్తదాన కార్యక్రమాలలో కృషి చేస్తున్న సంస్థలకు,రక్తదాన శిబిరాలను విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులకు,2025వ సంవత్సరంలో మూడుసార్లు రక్తదానం చేసిన ఉత్తమ రక్తదాతలకు, రక్తదాన శిబిరాలకు సహకరిస్తున్న వారికి మోటివేటర్ అవార్డులను ఉప్పల శ్రీనివాస్ గుప్తా, ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు అందజేయడం జరిగింది. రక్త దాతల సేవలు వెలకట్టలేని వని వారిని అభినందించాలని ఉద్దేశంతోనే ప్రతి సంవత్సరం ఈ అవార్డుల కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, రక్తదాతల సేవలను గుర్తించాల్సిన బాధ్యత సమాజం పైన ఉన్నదని అన్నారు. హెచ్ డి ఎఫ్ సి బ్యాంకు వారి సహకారంతో రక్తదానం చేసిన రక్తదాతలకు బ్యాగులను అందజేసి తల సేమియా సికిల్స్ సొసైటీ,కెబిఎస్ బ్లడ్ బ్యాంక్,సిటీ న్యూరో,స్పర్శ, మాతృశ్రీ,మోక్ష, వేద గ్యాస్ట్రో వైద్యశాలలు,ఉప్పల శ్రీనివాస్ గుప్తా ఫౌండేషన్ సహకారంతో అవార్డుల కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని 78 మందికి అవార్డులను అందజేసి అభినందించడం జరిగిందని అన్నారు. రానున్న రోజుల్లో తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం రాష్ట్రవ్యాప్తంగా రక్తదాన శిబిరాల నిర్వహిస్తామని రక్త కొరతతో ఏ ఒక్కరు ఇబ్బంది పడకూడదని ఉద్దేశంతోనే ఈ సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అన్నారు.

# ప్రజల బాధే తన బాధగా

- దశ్రు--హర్జ్యా తండాల్లో అల్లం బాలకిషోర్ రెడ్డి మానవీయ స్పందన

మేకార్తి దినపత్రిక



గీసుగొండ మండలంలోని దశ్రు తండా, హర్జ్యా తండాల్లో ఇటీవల చోటుచేసుకున్న వరుస విషాద ఘటనలు ప్రజలను తీవ్రంగా కలచివేశాయి. దశ్రు తండాకు చెందిన హలావత్ ధన్సింగ్, కేలోతు రాములు, కెలోతు రుప్లా అనారోగ్యంతో మృతిచెందగా, హర్జ్యా తండాకు చెందిన అంగోత్ కవిత, వీరన్న అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న వెంటనే ప్రముఖ పారిశ్రామికవేత్త, సమాజ సేవకుడు అల్లం బాలకిషోర్ రెడ్డి మానవీయంగా స్పందించారు. మృతుల కుటుంబాలను పరామర్శించిన ఆయన, వారి వేదనను పంచుకుంటూ ఈ కఠిన సమయంలో ధైర్యం చెప్పారు. అల్లం బాలకిషోర్ రెడ్డి తరఫున జిల్లా నాయకులు వీరగోని రాజకుమార్, అల్లం మర్రెడ్డి మృతుల కుటుంబాలను పరామర్శించి, ఒక్కో కుటుంబానికి రూ. 5,000 చొప్పున మొత్తం నాలుగు కుటుంబాలకు రూ. 20,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. భవిష్యత్తులో కూడా ఈ కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొమ్మాల సర్పంచ్ కన్నెబోయిన యమునా ప్రవీణ్, దశ్రు తండా సర్పంచ్ కేలోతు అమృత బిక్షపతి, మాజీ సర్పంచ్ కేలోతు స్వామి, విశ్వనాధపురం వార్డు సభ్యుడు వాంకుడోత్ తిరుపతి, దశ్రు తండా వార్డు సభ్యుడు కెలోత్ కమల భద్రు, హలావత్ బాలు, భూక్యా రవి, హలావత్ రాజు, హలావత్ వీరేందర్, నునవత్ వీరన్న, సంపత్, రాజు, నంద నాయక్ తండా ధరం సోత్ వీరన్న, బాధవత్ నరేష్, యూత్ నాయకులు బాధవత్ లాల్ సింగ్, హర్జ్యా తండా యూత్ నాయకుడు బోడ హరి నాయక్, హర్జ్యా తండా గ్రామ పెద్దలు అంగోత్ వీరన్న, అంగోత్ విజయ్, అంగోత్ శివకుమార్, గుగులోత్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# తూప్రాన్ లో ఘనంగా జాతీయ యువజన దినోత్సవ వేడుకలు..

**- ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి**

మేకార్తి దినపత్రిక



తూప్రాన్ మున్సిపాలిటీ కేంద్రంలో వివేకానంద యూత్ కమిటీ తుమ్మెట శ్రీను ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని జాతీయ యువజన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువజన నాయకులు బండ నాగరాజు యాదవ్ మాట్లాడుతూ. పాశ్చాత్య దేశమైన అమెరికాలో చికాగో సర్వమత సమ్మేళనంలో హిందూ ధర్మాన్ని అలాగే భారతదేశ ఔన్నత్యాన్ని చాటి చెప్పిన ఘనత స్వామి వివేకానందదని నేడు భారతదేశం భిన్నత్వంలో ఏకత్వంగా పరిణవిల్లుతున్నదంటే దీనికి కారణం యువజన నాయకులేనని స్వామి వివేకానంద తెలిపారని అన్నారు భారతదేశ సంస్కృతిని నేడు ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాల ప్రజా ప్రతినిధులు యువకులు అనుసరిస్తున్నారని దీనికి గర్వకారణంగా ఉందని ఈ విధంగానే స్వామి వివేకానంద జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని యువత సన్మార్గంలో ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఇన్చార్జి తుంకుంట నర్సారెడ్డి , నాచారం గుట్ట ఆలయ చైర్మన్ పల్లెర్ల రవీందర్ గుప్తా, మామిండ్ల కృష్ణ , దామోదర్ రెడ్డి, దీపక్, కాశిరెడ్డి, కమ్మరి శ్రీధర్, వెంకటేష్ మల్లేష్ యాదవ్, మహేష్ యాదవ్, డాక్టర్ ప్రదీప్ సింహ, బాయికాడీ వెంకట్, వివేకానంద యూత్ సభ్యులు , తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ ప్రీమియర్ లీగ్ ను ప్రారంభించిన మాజీ మంత్రి

మేకార్తి దినపత్రిక
పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలో శ్రీ శ్రీ శ్రీ చౌడేశ్వరి దేవి ఉత్సవాల సందర్భంగా ఆజాద్ హనుమాన్ యూత్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టిపిఎల్ 16 క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి,టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు దిలీప్ రెడ్డి ,మరియు మండల అధ్యక్షుడు వనం రాములు యాదవ్ ,మున్సిపల్ మాజీ చైర్మన్ ఎద్దుల కరుణ శ్రీ, సాయినాథ్ మున్సిపల్ మాజీవైస్ చైర్మన్ కర్రే స్వామి ,మార్కెట్ మాజీ చైర్మన్ శ్యామల ,సాయి రెడ్డి , శేఖర్ గౌడ్, వేణుమన్యం, చిన్న ఎల్లారెడ్డి, మేకల ఎల్లయ్య ,మజీద్ , విశ్వరూపం, సహదేవుడు మధు రవీందర్, యాదవ్ మూర్తి, సాయి నిఖిల్ గౌడ్ వసంత్ గౌడ్ ,తదితరులు పాల్గొన్నారు.



# భారీ అభివృద్ధి పనులకు షబ్బీర్ అలీ శంకుస్థాపన..

**- కామారెడ్డి పట్టణ అభివృద్ధిపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి అలీ షబ్బీర్**

మేకార్తి దినపత్రిక
కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో ఆయన పర్యటించి, కోట్లాది రూపాయల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి, పనులను ప్రారంభించారు.?షబ్బీర్ అలీ సోమవారం 6వవార్డు (సరంపల్లి పాత రాజంపేట) ?లో అంతర్గత రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ పనులు ప్రారంభించారు. 13వ వార్డు (టేక్రియాల్)మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ సీసీ రోడ్ల పనులకు శ్రీకారం చుట్టారు. 1వ వార్డు( అడ్లూరు) వార్డు అభివృద్ధిలో భాగంగా పెండింగ్‌లో ఉన్న పనులను తక్షణమే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సిసి రోడ్లు డ్రైనేజీలు శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించినారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో షబ్బీర్ అలీ మాట్లాడుతూ.మేము చేసిన అభివృద్ధిని చూపిస్తూనే ప్రజల ముందుకు వస్తున్నాం. విద్వేష ప్రసంగాలు ఎవరి కడుపు నింపవు, అవి మనుషుల మధ్య దూరాన్ని మాత్రమే పెంచుతాయి.రెచ్చగొట్టే మాటలకు మోసపోకుండా, అభివృద్ధి చేసే కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించండి. అభివృద్ధి మా అజెండా మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడమే లక్ష్యం.మేము చేసిన పనులను చూసి ఓటు వేయాలని ప్రజలను కోరుతున్నాం.?మతాల మధ్య విద్వేషాలు సృష్టించే వారికి ఓటుతో బుద్ధి చెప్పి, వారిని ఇంటి వద్దే కూర్చోబెట్టాలి. సమస్యలను పరిష్కరించే వారికే అండగా ఉండండి.?ప్రజల కష్టసుఖాల్లో తోడుంటూ, నిత్యం అందుబాటులో ఉండే కాంగ్రెస్



ప్రభుత్వానికి మద్దతు తెలపండి.??కామారెడ్డి నియోజకవర్గంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం పలు సంక్షేమ, అభివృద్ధి పథకాలను వేగవంతం చేస్తోంది.గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో 'బీటీ' రోడ్ల నిర్మాణం మురుగునీటి కాలువల ఆధునికీకరణ.?ప్రభుత్వ పాఠశాలలను 'అమ్మ ఆదర్శ పాఠశాలల' కింద అభివృద్ధి చేయడం, ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యాధునిక వైద్య పరికరాలు, మందుల అందుబాటు. ఉంచి పేదలకు వైద్యం అందిస్తున్నాం ఇందిరమ్మ ఇండ్లు సొంత స్థలం ఉన్న పేదలకు ఇల్లు నిర్మించుకోవడానికి ఆర్థిక సహాయం అందించే ప్రక్రియను వేగవంతం చేస్తున్నాం. ?మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మరియు గ్యాస్ సిలిండర్ సబ్సిడీ ద్వారా ఆర్థిక వెసులుబాటు కల్పిస్తున్నము ?రైతు భరోసా రైతులకు పెట్టుబడి సాయం మరియు రుణమాఫీ ప్రక్రియ ద్వారా అన్నదాతలకు అండగా నిలవడం.మాటల ప్రభుత్వం కాదు, ఇది చేతల ప్రభుత్వం" అని నిరూపిస్తూ అభివృద్ధి చేసి కామారెడ్డి రూపురేఖలు మార్చేందుకు కృషి చేస్తున్నాము.షబ్బీర్ అలీ అన్నారు.అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# గృహజ్యోతి వ్యవసాయ ఉచిత విద్యుత్ వినియోగదారులకు సంక్రాంతి కానుక..

మేకార్తి దినపత్రిక
తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఆదేశాల మేరకు గృహజ్యోతి మరియు వ్యవసాయ ఉచిత విద్యుత్ సేవల వినియోగదారులకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షల కార్డుల పంపిణీ



కార్యక్రమం తూప్రాన్ పట్టణంలో తూప్రాన్ ఉపవిభాగ పరిధిలో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో డీఈ.ఏడీఈ. ఏఈ. విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొని, వినియోగదారులకు ఉప ముఖ్యమంత్రి తరపున సంక్రాంతి శుభాకాంక్షలను తెలియజేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు ప్రజలకు అందుతున్న విధానంపై వివరించి, విద్యుత్ వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా వినియోగదారులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, పండుగ వాతావరణంలోఈ కార్యక్రమం ఆనందాన్ని పంచిందని అభిప్రాయం వ్యక్తం చేశారు.

# ఐవిఎఫ్ కామారెడ్డి జిల్లా నూతన కమిటీ ప్రమాణస్వీకారం మహోత్సవం..

**-ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఐవీఎఫ్ జాతీయ సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర అధ్యక్షుడు**

మేకార్తి దినపత్రిక
కామారెడ్డి జిల్లా కేంద్రంలోని లక్ష్మీదేవి గార్డెన్స్ లో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఐవిఎఫ్ కామారెడ్డి జిల్లా నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్,తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ. ఆర్యవైశ్యుల అభ్యున్నతి కోసం ఐవిఎఫ్ నిరంతరం పాటుపడుతుందని వైశ్యుల కోసమే కాకుండా,సమాజ హితం కోసం ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఎర్రం చంద్రశేఖర్,దొంతి సుధాకర్,కస్వ వెంకటేష్ లను కామారెడ్డి జిల్లా ఐ.వి.ఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి కోశాధికారులుగా ఎన్నుకోవడం జరిగిందని అన్నారు.ఐవిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా చిలువేరి మారుతికి అవకాశం కల్పించడం జరిగిందని తెలియజేశారు,అధిక సంఖ్యలో సంఖ్యలో ఆర్యవైశ్యులు ఐవిఎఫ్ లో బాధ్యతలు చేపట్టడం ఎంతో అభినందనీయమని అన్నారు.దేశవ్యాప్తంగా ఐవిఎఫ్ ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తుందని ప్రిలిమ్స్ పాస్ అయిన వైశ్య అభ్యర్థులకు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం, రక్తదానం,అన్నదానం,పేదలకు ఆర్థిక సహకారం,ఆడపిల్లల పెళ్ళిళ్లకు పుస్తె మెట్టల పంపిణీ,పేద విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేయడం వంటి ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని కామారెడ్డి జిల్లాలో రానున్న రోజుల్లో ఐవిఎఫ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను విస్తృతం చేస్తామని అన్నారు కామారెడ్డి జిల్లా మహిళా విభాగం అధ్యక్ష ప్రధాన కార్యదర్శి కోశాధికారులుగా బుక్క రజని, చిలువేరి శ్రీదేవి,గజవాడ అన్నపూర్ణ, యువజన విభాగం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి కోశాధికారులుగా ఎర్రం ఈశ్వర్,కౌడ ప్రవీణ్,దొంతి నిఖిల్,జిల్లా ఆధ్యాత్మిక కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కోశాధికారులుగా ఎల్లంకి సుదర్శన్ ఎర్రం విజయ్ కుమార్ పదిర కాశీనాథం, ఉపాధ్యక్షుడు,సంయుక్త కార్యదర్శి, యువజన విభాగం మహిళా విభాగం కమిటీలు ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐ వి ఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పబ్బ చంద్రశేఖర్, కోశాధికారి కొడిపాక నారాయణ, యువజన విభాగం రాష్ట్ర



అధ్యక్షులు కట్ట రవికుమార్,ప్రధాన కార్యదర్శి రొంపల్లి సంతోష్,కోశాధికారి నరేష్, మహిళా విభాగం నాయకురాలు ఉప్పల స్వప్న,చందా భాగ్యలక్ష్మి, లంకెలపల్లి మంజుల,రాష్ట్ర నాయకులు కటకం శ్రీనివాస్,చింతల రజనీకాంత్,సంబు పాండయ్య, ఉప్పల నర్సింలు,నేత శ్రీనివాస్ లు, రామకృష్ణ,యువజన విభాగం రాష్ట్ర నాయకులు పాల్గొనడం జరిగింది.

# యువతకు స్ఫూర్తి స్వామి వివేకానంద: దాస్యం విజయ్ భాస్కర్

మేకార్తి దినపత్రిక



భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో సోమవారం స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని జాతీయ యువజన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పశ్చిమ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ పులి రజినీకాంత్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ దాస్యం విజయ్ భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మొదట స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం దాస్యం విజయ్ భాస్కర్ మాట్లాడుతూ యువతలో స్ఫూర్తిని నింపిన మహనీయుడు స్వామి వివేకానంద అని కొనియాడారు. భారతదేశ హిందూ ధర్మం, దేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప తత్వవేత్తగా ఆయనను గుర్తు చేశారు. వ్యక్తిత్వ వికాసం, సామాజిక బాధ్యతలను తన ఆచరణ ద్వారా బోధించిన మహనీయుడు స్వామి వివేకానంద అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చెన్నం మధు, సోదా కిరణ్, మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్‌తో పాటు నాయకులు దూలం వెంకన్న, జానకీ రాములు, సల్వాజీ రవీందర్ రావు, కోటేశ్వర్ రావు, ఖలీల్, మూటిక రాజు యాదవ్, బోడ దశరథం, తక్కళ్లపల్లి వినీల్ రావు, ఇమ్మడి లోహితా రాజు, సౌరం రఘు, ఆదిత్య యాదవ్, రాజ్ కుమార్, అనిల్, ఉదయ్, అభి తదితరులు పాల్గొన్నారు.

# శిశు మందిర్ విద్యార్థుల స్వదేశీ సంకల్ప పరుగు 2 రన్

మేకార్తి దినపత్రిక
స్వామి వివేకానంద జయంతి సందర్భంగా కరీంనగర్‌లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ హైస్కూల్ ఆధ్వర్యంలో 'స్వదేశీ సంకల్ప పరుగు' 2 కిలోమీటర్ల రన్‌ను ఘనంగా నిర్వహించారు. ఉదయం 8.45 గంటలకు పాఠశాల ప్రాంగణం నుంచి ప్రారంభమైన ఈ పరుగు కమాన్ వరకు సాగింది. ఈ సందర్భంగా సంక్రాంతి సంబరాలను కూడా విద్యార్థులు ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమాన్ని స్వదేశీ జాగరణ మంచ్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ ముక్కా హరీష్ బాబు, పాఠశాల సమితి అధ్యక్షుడు చక్రవర్తుల రమణాచారి, కార్యదర్శి కోల అన్నారెడ్డి, పులాల శ్యామ్ కలిసి



ప్రారంభించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ముక్కా హరీష్ బాబు మాట్లాడుతూ.. స్వదేశీ వస్తువుల వినియోగాన్ని పెంపొందించడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేయవచ్చని, భారత్‌ను ప్రపంచంలో అగ్రస్థానానికి తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.స్వదేశీ జాగరణ మంచ్ విభాగ్ కన్వీనర్ చీటీ మాధవరావు విద్యార్థులతో స్వదేశీ ప్రతిజ్ఞ చేయించారు. ఎలగందుల సత్యనారాయణ భోగి మంటను వెలిగించి చిన్నారులకు భోగిపళ్ళు పోశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. స్వామి వివేకానందుని అడుగుజాడల్లో నడుస్తూ దేశ గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలని, 'వికసిత భారత్' నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తణుకు మహేష్, డాక్టర్ జయపాల్, వేణుమాధవ్, పాఠశాల ప్రబంధక మండలి సభ్యులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ విషయాన్ని పాఠశాల ప్రధానాచార్యుడు సముద్రాల రాజమౌళి తెలిపారు.

# స్వామి వివేకానందుడు చూపిన మార్గమే నేటి యువతకు దిశానిర్దేశం:

**- కనుకుంట్ల రంజిత్ కుమార్**



మేకార్తి దినపత్రిక
భారతదేశ ఆత్మగౌరవాన్ని విశ్వవ్యాప్తి చేసిన చైతన్యమూర్తి స్వామి వివేకానందుడి జయంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు కనుకుంట్ల రంజిత్ కుమార్ పాల్గొని స్వామి వివేకానందుడి సేవలు, త్యాగాలు, భావజాలాన్ని స్మరించారు. ఈ సందర్భంగా కనుకుంట్ల రంజిత్ కుమార్ మాట్లాడుతూ, యువతకు నిరంతర ప్రేరణగా నిలిచిన స్వామి వివేకానందుడి ఆలోచనలు, దేశభక్తి భావాలు నేటి సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తాయన్నారు. భారతీయ సంస్కృతి, ఆధ్యాత్మిక విలువలను ప్రపంచానికి పరిచయం చేసిన మహానుభావుడిగా స్వామి వివేకానందుడు చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని తెలిపారు. స్వామి వివేకానందుడు చూపిన మార్గంలో నడుస్తూ సేవాభావం, శక్తి, స్వాభిమానంతో కూడిన బలమైన భారతదేశాన్ని నిర్మించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన పిలుపునిచ్చారు.

# బ్యాండ్ వాయిద్య కళాకారుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

మేకార్తి దినపత్రిక
తెలంగాణ బ్యాండ్ వాయిద్య కళాకారుల సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన 2026 సంవత్సర క్యాలెండర్ ను ఈరోజు కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దౌత్రే గారు సంఘం జిల్లా నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ ఎముర్ల శంకర్ మాట్లాడుతూ బ్యాండ్ కళాకారులకు ప్రభుత్వం ఐడెంటి కార్డులు, పింఛన్లు సంక్షేమ పథకాలు అమలు పరచాలంటే ఫెడరేషన్ ఏర్పాటు కై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కళాకారులకు 50 ఏళ్లకే పెన్షన్ అమలు చేయాలని రోడ్డు ప్రమాదంలో గాయపడిన మరణించిన కుటుంబాలను 10 లక్షల ఎక్స్ గ్రేషియా ఇచ్చి ఆదుకోవాలని ఇందుకు ప్రభుత్వం బ్యాండ్ కళాకారులకు బడ్జెట్ కేటాయించాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో వృద్ధ కళాకారులకు ఎకరం నుండి మూడు ఎకరాల వరకు భూ పంపిణీ చేయాలని కోరారు ప్రభుత్వంపై మన ప్రభావం పడాలంటే సంఘం జిల్లాలోని అన్ని ప్రాంతాలకు విస్తరించాలని, మండల కమిటీ లు ఏర్పాటు చేసుకొని జిల్లా కమిటీ నీ ఒటిష్టపరచుకోవాలని, రాష్ట్ర కమిటీఏ పిలుపు ఇచ్చిన జయప్రదానికి సన్నద్ధమై ఉండాలని కోరారు. ఈ సందర్భంగా



జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్యాలెండర్ బాగుందని, సంఘం ఇటువంటి ప్రయత్నం చేయడం మంచి పరిణామమని ఇంకా భవిష్యత్ లో కూడ చెయ్యాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్యాండ్ కళాకారులు జాడి సాగర్, రాంటెకీకి కైలాష్, వెడమ.వెంకటేష్, చునర్కర్ ప్రవీణ్, ఇగురపు రాజు, ఎముర్ల నరేష్, కోట దినకర్ తదితరులు పాల్గొన్నరు

ఎముర్ల శంకర్. జిల్లా కన్వీనర్ (బ్యాండ్ వాయిద్య కళాకారుల సంఘం) బీవీకేఎస్. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కమిటీ.. సెల్:9000587722.

# బిజెపి ఆధ్వర్యంలో యువత ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు..

మేకార్తి దినపత్రిక



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని దేవునిపల్లిలో భా.జా.పా ఆధ్వర్యంలో యువతకు ప్రేరణగా నిలిచిన మహనీయుడు స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఆయన బోధనలు యువతను సన్మార్గంలో నడిపించే దీపస్తంభంలా నిలుస్తాయని ప్రసంగించారు.

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com